
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :41 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఆగస్టు 05, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur





## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా
# హైదరాబాద్

- హైదరాబాద్ నుంచే ం
- 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
- 047 నాటికి 3 ట్రిలియన్ల
- ఎకానమిగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ
- ప్రారంభోత్సవంలో
- సిఎం రేవంత్


**హైదరాబాద్,4(తెలుగు-వెలుగు):** లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమిగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిను మిగతా2లో...




## ఉత్కంఠ భరిత పోరులో
# భారత్ విజయం
### - సిరాజ్ ఆఖరి వేళ మెరుపులు

**చెన్నై,ఆగస్టు4(తెలుగు-వెలుగు):** ఇంగ్లాండ్ పర్యటనను టీమిండియా అద్భుతంగా ముగించింది. ఊహించని ట్విస్టులతో నిండి, చివరి శ్వాస వరకు ఉత్కంఠగా సాగిన ఐదో టెస్టులో భారత్ 6 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని ఖాతాలో వేసుకుంది.ఓవర్‌నైట్ స్కోర్ 339/6తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. టీమిండియా బౌలర్ల ధాటికి చివరికి 367 పరుగులకే ఆలౌట్ అయింది. ప్రధానంగా మహ్మద్ సిరాజ్ (5 వికెట్లు - 104 పరుగులు) విజృంభణతో భారత విజయం సులభమైంది. ఆఖరి రోజు ఆట ప్రారంభించిన మిగతా2లో...

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్
# కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు
### ☛కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి ☛పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు



**గజ్వేల్,ఆగస్టు4(తెలుగు-వెలుగు):** కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడవద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరా దన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న మిగతా2లో...



## జార్ఖండ్ మాజీ సీఎం
# శిబు సోరెన్ కన్నుమూత

**జార్ఖండ్, ఆగస్టు4(తెలుగు-వెలుగు):** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తండ్రి శిబు సోరెన్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 81 ఏండ్లు. శిబు సోరెన్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్‌లో అనారోగ్యంతో ఢిల్లీలోని గంగారాం ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని శిబు సోరెన్ కుమారుడు హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.

## తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన



**హైదరాబాద్,4(తెలుగు-వెలుగు):** అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఏడవ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యే మిగతా2లో...



2లో

## కేవలం బిసిలకే 42శాతం
# రిజర్వేషన్లు
### 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
### తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



2లో

## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో
# రూ.84వేల కోట్ల అప్పు

### తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు
### రాజకీయాలకు తావు లేకుండా విచారణ
### జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు4(తెలుగు-వెలుగు):** కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ- అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. మిగతా2లో...

## జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హోదా
# పునరుద్ధరణ?
### - రాష్ట్రపతితో మోదీ-షా భేటీపై ఊహాగానాలు



**న్యూఢిల్లీ,ఆగస్టు4(తెలుగు-వెలుగు):** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంట వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కావడంతో జమ్ము కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించే విషయమై వీరు సమావేశం అయి ఉంటారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెల్లువెత్తాయి. జమ్ము కశ్మీరుకు చెందిన బీజేపీ అధ్యక్షుడితోపాటు మరి కొందరు నాయకులతో అమిత్ షా విడిగా సమావేశం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. ఆరేళ్ల క్రితం ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి జమ్ము కశ్మీరును కేంద్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టింది.ప్రధాని మోదీ మంగళవారం ఎన్‌డీఏ మిగతా2లో...

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి
### బిజెపి తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్



**యాదాద్రి ఆగస్టు4(తెలుగు-వెలుగు):** రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల మిగతా2లో...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల
# సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద
- ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి
- నిరాకరణతో విరమణ



2లో

# ఉత్కంఠ భరిత పోరులో భారత్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఇంగ్లాండ్ జెమీ ఓవర్టన్ బౌండరీలతో రాణించాడు. అయితే సిరాజ్ వరుసగా జెమీ స్మిత్(2), ఓవర్టన్(9)లను ఔట్ చేసి భారత్‌కు ఊపునిచ్చాడు. తర్వాత ప్రసిధ్ కృష్ణ వేసిన స్టన్నింగ్ యార్కర్‌తో జోష్ టంగ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు.మ్యాచ్ ఉత్కంఠత అత్యంత స్థాయికి చేరగా,గాయంతో ఉన్న క్రిస్ వోక్స్ చివరి ప్రయత్నంగా బ్యాటింగ్‌కు దిగాడు. అట్కిన్సన్‌తో కలిసి స్కోరు ముందుకు తీసుకెళ్లాడు. అయితే అట్కిన్సన్ భారీ షాట్ కొట్టగా ఆకాష్ దీప్ క్యాచ్ మిస్ చేయడం సిక్సర్‌గా మారింది. మళ్లీ అట్కిన్సన్ స్ట్రైక్‌లోకి రాగా, ప్రసిధ్ బౌలింగ్‌లో మరికొన్ని పరుగులు వచ్చా యి. సిరాజ్ మళ్లీ దూకుడు చూపించి అట్కిన్సన్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో మ్యాచ్‌కు ముగింపు పలికింది. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమమయ్యింది. ఈ సిరీస్ మొత్తంగా టెస్ట్ చరిత్రలోనే అత్యంత రసవత్తరమైన సిరీస్‌గా నిలిచింది.ఇది నిజమైన టెస్ట్ క్రికెట్‌కు నిదర్శనం.

# తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని, ఉదయం పూట ఎండ, మేఘాలతో వాతావరణం ఉంటుందని పేర్కొంది. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఉండొచ్చనిహెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

## 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

## తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్,ఆగస్ట్4(తెలుగు-వెలుగు):** కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# బిఆర్‌ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

**మహబూబ్‌నగర్,ఆగస్ట్4(తెలుగు-వెలుగు):** భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

# 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

(మొదటి పేజీ తరువాయి)

అంశంపై మాట్లాడిన ఆయన.. బీజీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

## ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

## కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ



**హైదరాబాద్,4(తెలుగు-వెలుగు):** సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారని, వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలని ఎంఎల్‌సి కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి ఇవాళ చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎంఎల్‌సి కవిత ధర్నా చౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. బిఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. ఆమె మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ చెప్పినట్టుగా బిసిలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలని, ఆర్థిక అవకాశాలు రావాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కావాలని కోరారు. కానీ తెలంగాణ ప్రభుత్వం బిజెపిపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని కవిత దుయ్యబట్టారు. ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్..

# కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

(మొదటి పేజీ తరువాయి)

రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ- 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు-పై ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷-లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ- వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ- మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ-లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ-పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

**● అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం ● లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం ● అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన**



**హైదరాబాద్,ఆగస్ట్4(తెలుగు-వెలుగు):** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలి పోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రా యాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామ ని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వే షంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపో ర్టుపై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం అభిప్రాయపడ్డారు.

# జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హోదా పునరుద్ధరణ?

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు వార్షికోత్సవం జరగడానికి ముందు జరుగుతున్న ఈ వరుస సమావేశాల కారణంగా ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడింది. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ముతో సమావేశమ య్యారు. ఈ భేటీ వివరాలు వెల్లడి కాకపోవడం గమనార్హం. రాష్ట్రపతితో మోదీ భేటీ ముగిసిన కొన్ని గంటల్లోనే హోం మంత్రి అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం,
05 ఆగస్టు 2025



# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ





**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** చికిత్సలు చేయించుకున్న బాధితులకు సీఎం సహాయనిధి వరమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రామవరంలో అనపర్తి నియోజకవర్గంలోని 17 మంది అనారోగ్య బాధితులకు రూ.12 లక్షల 79 వేల 660 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే నల్లమిల్లి అందచేశారు.అదే విధంగా పెదపూడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రూ.10 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ రే యూనిట్, సుమారు రూ.2.50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

# తల్లిపాలుతో బిడ్డకు ఆరోగ్యం: ఎమ్మెల్యే "నల్లమిల్లి"




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**పుట్టిన పసి పిల్లలకు తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయని శారీరక అనారోగ్య సమస్యలు, మానసికపరమైన సమస్యలు తల్లిపాలు దరిచేరనీయవని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పెదపూడిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2025లో భాగంగా కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ పెదపూడి మండలం ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టికాహారం, గర్భిణీలకు సామూహిక సీమంతాలు,అన్నప్రాసనాలు ఎమ్మెల్యే నల్లమిల్లి సమక్షంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగు మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, పెదపూడి మండల ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా శక్తి భవనాలు మంజూరు చేయండి..

- సెర్ప్ సీఈఓ దివ్యకు ఎమ్మెల్యే శంకర్ వినతి..
- ఫరూక్ నగర్, చౌదరిగుడా, నందిగామ మండలాల కోసం మూడు కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి

షాద్ నగర్ నియోజకవర్గంలో మహిళా శక్తి భవనాలను మంజూరు చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సెర్ప్ సీఈఓ దివ్యకు ఎమ్మెల్యే శంకర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజధానిలో అధికారిని కలుసుకున్న ఆయన మండలంలోని ఫరూక్ నగర్, చౌదరిగుడా, నందిగామ మండలాలలో భవనాల నిమిత్తం ఒక్కో భవనానికి కోటి రూపాయల చొప్పున మూడు కోట్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వీటిని మంజూరు చేసేందుకు ఆమె సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన తెలిపారు.



# భూ భారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే
- వచ్చిన దరఖాస్తులపై దృష్టి సారించాలని తహసీల్దారులకు ఎమ్మెల్యే ఆదేశాలు
- దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి



భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై తహసీల్దార్లు దృష్టిసారించి వేగవంతంగా పరిష్కరించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డిఓ ఎన్ ఆర్ సరిత, అదేవిధంగా నియోజకవర్గం లోని ఆయా మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" మాట్లాడుతూ.. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి వెంటనే పరిష్కారం చేయాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన సక్సేషన్, పెండింగ్ మ్యుటేషన్, పీవోపీ, డీ.ఎస్. పెండింగ్ అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఆదేశించారు. వచ్చేవారం చేపట్టిన చర్యలపై తిరిగి సమీక్షించడం జరుగుతుందన్నారు. మీసేవా ద్వారా వచ్చే బర్త్, డెత్, ఆదా య, స్థానికం, యాఫ్-లైన్ సర్టిఫికెట్స్‌ను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తహసీల్దార్లకు ఎమ్మెల్యే శంకర్ సూచించారు.

# దళితుల జోలికి వస్తే ఊరుకోం...

- స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా దళితులకు అవమానం
- దళిత వాడకు నాలుగు దిక్కులుగా ఇనుప ముళ్ళ కంచ పట్టించుకోని అధికారులు
- ఇనుప ముళ్ల కంచను తొలగించి దళిత ఇండ్లకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్
- దళితులను అవమానపరిచిన వారిపైన చట్ట పరమైన చర్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్
- మహేష్ మాల మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి



దళితుల జోలికి వస్తే ఊరుకోం బూర్గుల గ్రామంలో దళితుల ఇండ్ల చుట్టూ ఇనుప కంచలు వేయడమే కాకుండా కులం పేరుతో దూషించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు దళితులను కించపరిచి మాట్లాడిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం దళిత ఇండ్లకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నాం.. దళితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటాం స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అయినా కూడా దళితవాడను నాలుగు దిక్కులుగా ముళ్ళకంచెతో నిర్బంధం ఈ దేశంలో ఎన్నో హక్కులు చట్టాలు ఉన్న కూడా అడుగు అడుగున దళితులకు ప్రతి పల్లెలో అవమానం మా ఇళ్లకు ఆరు నెలల నుండి నాలుగు దిక్కులకు ఇనుప ముళ్ళ కంచెను వేయడం జరిగింది మరి మేము ఎటు వెళ్లలేని పరిస్థితి పట్టించుకోని అధికారులు దళితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం..

# గుడిని తలపించిన సినిమా హాల్



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 4:**విశ్వవ్యాప్తంగా విడుదలైన 'మహావతార నర్సింహా' చలనచిత్రం స్థానికంగా సినీమాక్స్ థియేటర్ లో ప్రదర్శించారు. ఈ క్రమంలో జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ సభ్యులు 180 మంది భక్తులు ఆదివారం రాత్రి సినిమాను వీక్షించారు.మృదంగ వాయిద్యాలతో సినీ హాల్ లోకి ప్రవేశించిన హరేకృష్ణ మూమెంట్ సభ్యులు నరసింహ కీర్తనలు ఆలపిస్తూ సినిమా హాల్ మొత్తం ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చివేశారు. సినిమా ప్రారంభం లో, విరామం లో, సినిమా పూర్తి ఐన తరువాత కూడా కీర్తనలు ఆలపిస్తూ ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ప్రేక్షకులు సైతం భక్త బృందం సంగీతానికి నృత్యాలు చేస్తూ భక్తి పారావశ్యంలో మునిగిపోయారు.దశ అవతారాలలోనరసింహ అవతారం ప్రత్యేకమైనదిగా భక్తుల విశ్వాసమని కేవలం ఒక భక్తుడి కోరిక మేరకే శ్రీ మహా విష్ణువు నరసింహుడిగా అవతరించారని సంకీర్తన బృందం ప్రేక్షకులతో అన్నారు. మిగతా అన్ని అవతారలలోనూ భగవంతుడు లోకకళ్యాణం కోసం అవతరించినట్లు పేర్కొంటూ ప్రహ్లాద భక్తి విశేషాలను వివరించారు. కీర్తనలతో ప్రేక్షకులను తన్మయత్వంలో ముంచేత్తడమే కాకుండా వారందరిని భక్తి మార్గంలో పయనించేవిధంగా సూచనలు చేశారు. థియేటర్ యాజమాన్యం సైతం ఈ భక్తిరస సన్నివేశంలో పాల్గొనడం విశేషం.



# అన్ని కాలనీలకు మంచినీరు సరఫరా కావాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మిషన్ భగీరథ, మున్సిపల్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలకు ఆయా ప్రాంతాలకు మిషన్ భగీరథ నీరు అందే విధంగా చొరవ చూపాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత రెడ్డి సమక్షంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల అనేక కాలనీలలో తను పర్యటించిన సందర్భంగా మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పట్ల కొన్ని సమస్యలు తన దృష్టికి తెచ్చారని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. సమస్యలు చిన్నవిగా ఉన్నప్పుడే వాటిని గుర్తించి పరిష్కరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవని ఆయన సూచించారు. ఆయా కాలనీలకు మంచినీటి సరఫరా అందించే విషయంలో అధికారులు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకూడదని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని పరిగి రోడ్డులో డివైడర్ ఏర్పాటు వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని అదే విధంగా విద్యుత్ కాంతుల కు అనుగుణంగా ఆ ప్రాంతాన్ని ముస్తాబు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు విస్తరణ ప్రకారం నాలుగు కోట్ల రూపాయల నిధులతో ఈ రోడ్డును ముస్తాబు చేయాలని అధికారులను సూచించారు.

# కాలేజి రోడ్డులో "శ్రీ భవాని పూజా స్టోర్" శుభారంభం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



షాద్ నగర్ కాలేజీ రోడ్డులో శ్రీమతి గడ్డమీది భవాని - రమేష్ దంపతులు భక్తిశ్రద్ధలతో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ భవాని పూజా స్టోర్" ప్రారంభోత్సవం సోమవారం భక్తిమయ వాతావరణంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ శాసన సభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు పూజా స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవంతుడిని భక్తితో పూజించేటప్పుడు అవసరమయ్యే పూజా సామగ్రి ఒక్కచోట లభించడం ప్రజలకు ఎంతో అవసరమని, ఇలాంటి స్టోర్లు షాద్ నగర్ లో ఉండటం ఆనందదాయకమని అభిప్రాయపడ్డారు. పూజ సామగ్రిని శుద్ధతతో, నిష్ఠతో అందించడం భక్తికి సేవ చేసే మార్గమని తెలిపారు. అనంతరం భవాని రమేష్ దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి మెమంటోను అందజేశారు. పూజా పరికరాల విక్రయమే కాదు - భక్తులకు భగవంతుడితో బంధాన్ని పెంచే సాధనంగా "శ్రీ భవాని పూజా స్టోర్" ఏర్పాటైందన్నది ఇక్కడికి వచ్చినవారు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని నూతన వ్యాపారారంభానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి నాయకులు బాబర్ అలీ ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, ముబారక్ అలీ, చేగూరి రాజేందర్ రెడ్డి, అందె మోహన్, గుగ్గిళ్ల రవి కుమార్, అన్నారం రఘు గౌడ్, ప్రవీణ్, శంకర్ గౌడ్, లక్ష్మయ్య, ఎలికట్ట నర్సింలు, అందె శ్రీకాంత్, బీసీ సేన నాయకులు కత్తి చంద్రశేఖరప్ప, బాస వరలక్ష్మి, జలజ, స్రవంతి రాజ్, సౌజన్య, పాలదీ శ్రీనివాస్, జువ్వ సుధాకర్, తంగేడిపల్లి శంకర్, అందె పుష్పమ్మ, మల్లేష్, భూషం నరేశ్, నందిగామ నర్సింలు, సుప్ప నర్సింలు, మంగ మధు, అంచ రాములు, కుడుముల బాలరాజు, జమాల్పూర్ చందూలాల్, గన్నోజు గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# వ్యవసాయం అప్పుడేమో పండగ- ఇప్పుడేమో దండగ: మాజీ ఎమ్మెల్యే "సత్తి"






**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో వ్యవసాయం రైతులకు పండగ అయితే కూటమి ప్రభుత్వ హయాంలో నిజంగానే వ్యవసాయం దండగ అని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.సోమవారం రాజమహేంద్రవరంలో తూర్పు గోదావరి జిల్లాలో ఎరువుల కొరతపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ కలెక్టర్ కి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి(అనపర్తి), తలారి వెంకటరావు (గోపాలపురం), రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వలన రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడం ఒక కారణమైతే టిడిపి నేతలు దళారీలుగా వ్యవహరించడం మరో కారణం అంటూ విమర్శించారు. పలువురు ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తికి సహకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి,స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి




కలెక్టరు కార్యాలయం
సంగారెడ్డి జిల్లా
2044
రశీదు
తేది. 04.08.25
శ్రీమతి గొల్ల కృష్ణ మూర్తి S/o రాములు గ్రామము ఆనెగుంట
మండలము జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా గార్రి నుండి DPO శాఖకు
సంబంధించిన రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేయుటగురించి పరిష్కారం కొరకు వినతిపత్రము స్వీకరించనైనది.
దరఖాస్తుదారు ఫోన్ నెం. 9490207855
కలెక్టరు తరపున, సంగారెడ్డి.

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 4:** గ్రామ పంచాయతీ రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తికి సహకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి మరియు స్పెషల్ ఆఫీసర్ గార్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజా వాణి లో ఫిర్యాదు చేసిన బాధితుడు జహీరాబాద్ మండలం ఆనెగుంట పరిధిలో పంచాయతీ రోడ్‌పై పక్కనున్న వ్యక్తి శ్రీ గొల్ల పండరి తండ్రి నాగన్న గ్రామము ఆనెగుంట మండలం జహీరాబాద్ గారు అక్రమంగా నిర్మాణం చేపట్టారు. ఇది పూర్తిగా గ్రామ కంఠము యొక్క రోడ్డు అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఎంపీడీఓ, ఆర్డీవో, డిపివో గార్లకు ఫిర్యాదు చేసినట్టు ఇప్పటివరకు ఆయనపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు పంచాయతీ కార్యదర్శి గారు సమాదానం ఇస్తూ"మీ ఊళ్లో చాలామంది ఇల్లు ఇలానే కట్టారుగా, ఇంకా చాలామంది కడుతున్నారు అని ఫిర్యాది చేసిన మాకే నోటీసులు జారీ చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు ఇట్టి విషయమై ఎంపీడీఓ గారిని సంప్రదించగా మీరు మీరు ఏమైనా చేసుకుండి మాకు సంబంధం లేదు అని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు జేసీబీతో గుంతలు తీయడానికి ప్రయతించిన ప్రతి సారి పని ఆపే ప్రయత్నం చేసినప్పుడు పండరి గారు మరియు ఆయన భార్య మా కుటుంబ సభ్యులను దూషించారు. కార్యదర్శి గారు మాకు ఇల్లు కట్టుకోమన్నారు మీరు ఏం చేస్తారో చేసుకోండి అని నోటికొచ్చినట్లు బూతు మాటలు తిట్టినారు మాకు ఇచ్చిన నోటీసుకి నా సమాధానం వ్రాత పూర్వకంగా ఇస్తే తీసుకోలేదు మరుసటి రోజు వారు నన్ను ఒప్పుకోమని ఒత్తిడి చేసినారు ఈ రోడ్ మా ఇంటికి వెళ్లే ఏకైక దారి. ఇది మూసేస్తే మేము ఇంటికి వెళ్లలేం ఆటో కార్ వెళ్ళడానికి స్థలం ఉండదు కావునావెంటనే అక్రమ నిర్మాణాన్ని ఆపించండి పంచాయతీ రోడ్‌పై కబ్జాచేయడానికి ప్రయత్నిస్టన్న వ్యక్షి పై చర్య తీసుకుని పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ MPO తదితరు అధికారులపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి మాకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో ఈ రోజు ప్రజా వాణి లో ఫిర్యాదు చేసినట్లు ఆనెగుంట కు చెందిన గొల్ల క్రిష్ణ మూర్తి తెలిపారు





ఈరోజు రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీలో ఉన్న కాకతీయ నగర్ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సొసైటీ స్థలంలో హెచ్ఎండిఎ ద్వారా పెద్ద ఎత్తున నిర్మిస్తున్న థీమ్ పార్క్ ను హెచ్ఎండిఎ ఏఈఈ రంజిత్ గారితో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించినా రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు.అనంతరం నూతనంగా వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వల్ల రోడ్ మొత్తం అస్తవ్యస్తంగా మారింది అని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ ఏఈ దివ్య తో కలిసి పర్యటించి నూతన సీసీ రోడ్ కొరకు ప్రతిపాదన తయారు చెయ్యమని ఆదేశించిన కార్పొరేటర్.అలాగే కాలనీ లో వేసిన డ్రైనేజీ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చెయ్యాలి అని జలమండలి మేనేజర్ లోకేష్ గారికి ఆదేశించడం జరిగింది.వారితో కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్,నరేంద్ర బాబు,ప్రభాకర్ రెడ్డి,మునీందర్,శ్రీధర్,అంజద్ ఖాన్,ఉమాశంకర్ రెడ్డి,ఎన్ ఎస్ రెడ్డి తదితరులు.

# ఛలో ఢల్లీ కార్యక్రమానికి బయలుదేరిన బిసి నాయకులు





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సెండాఫ్ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 5, 6, 7 తేదీల్లో ఢల్లీలో జరిగే 'చలో ఢల్లీ' కార్యక్రమం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దుతు ఇవ్వకుండా మోసం చేస్తుందని అన్నారు. పార్లమెంట్ సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42శాతం బీసీ ల రిజర్వేషన్ల బిల్లు ను అమలు అయ్యే వరకు కలిసికట్టుగా ముందుకు సాగాలని బిసి నాయకులకు పిలుపునిచ్చారు.




# ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల కార్యక్రమాం

● ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్







శేరిలింగంపల్లి ఎల్పిజి క్రికెట్ గ్రౌండ్ పక్కన ఓల్డ్ లింగంపల్లి గ్రామం శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆగస్టు ఆదివారం మూడో తేదీన శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్‌ను ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి మన్నించి భేరి రామచందర్ యాదవ్ ఆ అమ్మవారి దర్శనార్థం వచ్చి కార్యక్రమంలో పాల్గొని అమ్మవా రి ఆశీస్సులు అందరిపై ఉండాలని సకల జనులు సంతోషంగా ఉండాలని వారు వారి రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు. శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ యువత చక్కని మార్గంలో ప్రయాణిస్తూ చక్కగా ఎదిగి చెడు మార్గంలో ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణిస్తూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ దైవాన్ని ప్రార్థిస్తూ భక్తి భావంతో ముందుకు సాగుతూ అభయ ఆంజనేయులుగా తమ లోని శక్తులను వెలికి తీసి దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. ఇది కేవలం యువతకు మాత్రమే సాధ్యమని మీ అందరి పైన ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. చెడు మార్గం శరీర తృప్తినిస్తే సన్మార్గం ఆత్మసంతృప్తినిస్తుందని అన్నారు. మీరందరూ చక్కగా ఆ పోచమ్మ తల్లిని ప్రార్థిస్తూ ఆ తల్లి కృపకు పాత్రులు కాగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆ తల్లి చల్లని దీవెనలు అందరి పైలా ఉండాలని కోరుకున్నానని అన్నారు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బండి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పోతరాజులు బ్యాండ్ మేళాలకు ఘనంగా అట మాటలతో ఊరేగింపు మేకల బాబు యాదవ్,, అందెల సత్యనారాయణ యాదవ్, అందెల జయరాం యాదవ్, భరత్, రఘు గౌడ్, కిట్టు ముదిరాజ్, కొయ్యడ మనిష్ యాదవ్, మరియు గ్రామ పెద్దలు యువజన నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

# షాద్ నగర్ అసెంబ్లీకి విద్యుత్ కాంతులు..

**ఇటీవలే ఉప ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యలు..**

**విద్యుత్ శాఖ సీఎండీని కలిసిన ఎమ్మెల్యే..**

**నియోజకవర్గానికి అవసరం మేరకు భారీ మంజూరులు..**

**విద్యుత్ సమస్యల నివారణ కోసం 32 కిలోమీటర్ల మేరకు కండక్టర్ వైర్లు**

**74.2 కిలోమీటర్ల మేరకు కేబుల్ వైర్లు**

**798 విద్యుత్ స్తంభాలు, 79 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**



విద్యుత్ సమస్యలతో తరచూ అంధకారం, లోవోల్టేజి తదితర సమస్యలు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి.. ఈ నేపథ్యంలో గత నెల జులై 19న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే సమస్యలను లిఖితపూర్వకంగా వివరించారు. పరిష్కారాలను సాధించారు. వివరాల్లోకి వెళితే..**సమస్యలు ఇలా..** ఇటీవల షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రజలను నేరుగా కలుసుకొని సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందడుగు వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పురపాలికతో పాటు నియోజకవర్గంలోని మండలాలన్నీ తిరిగి ఆయన విద్యుత్ సమస్యలను సేకరించారు. తరచూ విద్యుత్ కోతలులో వోల్టేజ్ సమస్యలను ఆయన తెలుసుకున్నారు. గతంలోనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సూచన మేరకు విద్యుత్ శాఖ సీఎండి వద్దకు వెళ్లి కలిసిన ఆయన ఇక్కడికి విద్యుత్ సమస్యలను కూలంకషంగా ఆయనకు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.**వరాలు ఇలా..** ఇక నియోజకవర్గానికి సంబంధించి సిఎండి ముషారఫ్ అలీ ఫరూకీ పలు వరాలను అందించారు. ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ సిఫారసుందరకు పలు సమస్యలను తీర్చుతూ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. షాద్ నగర్ అసెంబ్లీ పరిధిలోని కొత్తూరు, నందిగామ, షాద్ నగర్, కొందుర్గు, కేశంపేట, చౌదరిగుడా మండలాలలో విద్యుత్ సమస్యల నివారణ కోసం 32 కిలోమీటర్ల మేరకు కండక్టర్ వైర్లు, 74.2 కిలోమీటర్ల మేరకు కేబుల్ వైర్లు, 798 విద్యుత్ స్తంభాలు, 79 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎండీకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వార్డుల వారీగా పర్యటన చేపట్టామని, ప్రజల సమస్యలు తీర్చేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

# పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్‌లు

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 4:** శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణలత ఒక ప్రకటన లో పేర్కొన్నారు.శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రంజోల్, జహీరాబాద్ లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ద,ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేయదలచిన అభ్యర్థులు ఈ నెల 5,6,7 వ తేదీలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పదవ తరగతి ఉత్తీర్ణులుపాలిసెట్ - 2025 అర్హత సాధించని అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చ ని,దరఖాస్తు చేసేటప్పుడు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లుజిరాక్స్ కాపీలు తెలంగా ణ సాంకేతిక విద్యాశాఖ సూచించిన ఫీజును తక్షణమే చెల్లించేలా సిద్ధంగా ఉండాలని కోరారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సంబంధిత కోర్సుల్లో చేరవలసిందిగా కోరారు.మరిన్ని వివరాల కోసం నాగరాజు, 9704671915 ప్రవీణ్ కుమార్ 9440882884లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# అన్నపురెడ్డిపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లిలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పర్యటించారు. మండలకేంద్రం సీతాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కీసరి భద్రయ్య కుమారుడు కీసరి వెంకటేశ్వర్లు నూతన ఇంటర్ నెట్ సెంటర్ ను ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. అనంతరం ఎర్రగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు సుభాని నూతన చికెన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో పలు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన గృహప్రవేశ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కే బి హెచ్ బిలో డివిజన్ లో కాంగ్రెస్ నాయకుడు ఎల్ రాజా నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, కూకట్పల్లి సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య,గంధం రాజు, కొప్పి శెట్టి దినేష్,రమేష్, శివా చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ దంపతుల నూతన గృహప్రవేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



# సిద్ధాపూర్ భూముల అవకతవకలపై సంచలనం




**రూ. 9 కోట్ల అవినీతిపై ప్రభుత్వ అస్త్రం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" జోక్యంతో వెలుగులోకి అక్రమాలు**

**సిద్ధాపూర్ భూ అక్రమాలపై ఎమ్మెల్యే శంకర్ పలుమార్లు సీఎం, మంత్రి, కలెక్టర్‌లకు ఫిర్యాదు**

**80 మంది రైతులకు రెవెన్యూ నోటీసులు**

**సిద్ధాపూర్ భూసేకరణలో పూర్తికావచ్చిన విచారణ**

**అక్రమార్కుల ఆస్తులను అటాచ్ చేసేందుకు రంగం సిద్ధం**

**పరిహారం రికవరికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు**

**అక్రమార్కులను వదలబోమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరికలు**

**ఫుడ్ ప్రాసెసింగ్ భూముల పేరిట దోచుకున్నది ఎవరు.. దాచుకున్నది ఎవరు..**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 2020లో కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో టీజీఐఐసీకి కేటాయించిన భూసేకరణలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెలుగు చూడడంతో దీనిపై స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా పోరాటం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ లను పలుమార్లు కలిసి విచారణకు పట్టు పట్టిన నేపథ్యంలో ఎట్టకేలకు ఫలితం లభిస్తుంది. గత ప్రభుత్వం అప్పట్లోనే రైతులు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు భూసేకరణ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా చేపట్టడం లేదంటు ఆర్డీఓ, తహసీల్దార్ల తీరును నిరసిస్తు కార్యాలయాల ముందు భారీ ఎత్తున ఆందోళనలు చేపట్టీన సంగతి విధితమే. షాద్ నగర్ నియోజకవర్గంలో అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసి భూపరిహారం డబ్బులను దోచుకున్నారని అప్పటి ఉద్యమకారుడు సిద్దాపురానికి చెందిన శేఖర్ రెడ్డి ఆరోపించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేరుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భూసేకరణలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని కొన్ని సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు పారదర్శకంగా విచారణ జరపాలని అప్పట్లో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**ప్రభుత్వ, ఆసైన్డ్ భూములు 330.34 ఎకరాలను సేకరించి టీజీఐఐసీకు బదలాయింపు** గత ప్రభుత్వం 2020లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం సిద్ధాపూర్ గ్రామంలో సర్వే సంబర్లు 252, 278, 361లో ఉన్న ప్రభుత్వ, ఆసైన్డ్ భూములు 330.34 ఎకరాలను సేకరించి టీజీఐఐసీకు బదలాయించింది. ఇందులో సుమారు 97.24 ఎకరాలు ప్రభుత్వ పాలం కాగా 160 ఎకరాలు అసైన్డ్, మిగతా 73.1 ఎకరాలు ఖాళీగా ఉంది. దీనికి గాను అప్పటి ప్రభుత్వం ఆసైన్డ్ రైతులకు ఎకరానికి రూ. 10 లక్షల 30 వేలు పరిహారంగా అందజేసింది. ఈ పరిహారాల్లో పాపం ప్రజ్వరీల్లిందని ఎమ్మెల్యే శంకర్ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు ఈ పాపాల పుట్ట పగిలిందని ఇప్పుడు అంటున్నారు.

**80 మంది రైతులకు నోటీసులు జారి** రెవెన్యూ అధికారులు సిద్ధాపూర్ భూసేకరణ పరిహారంలో పలు ఆరోపణలు ఉన్న 80 మందికి ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న రైతులు మూడు రోజుల్లోగా తాము పరిహారం పొందిన పొలం, ఇతర వివరాలను రెవెన్యూ అధికారులకు వివరించాలని సూచించారు. రికార్డుల ఆధారంగా రైతులు చెప్పే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అధికారులు పరిహారం పొందిన రైతు అర్హులా కారా అనే వివరాలను తవ్వి తీశారు. వారికి నోటీసులు ఇచ్చి విచారణ పూర్తి చేసి అనర్హులుగా గుర్తించిన అధికారులు రైతుల నుండి పరిహారం రికవరి చేయడానికి ఇపుడు రంగం సిద్ధం చేస్తున్నారు. ఒక వేళ పరిహారం పొందిన రైతులు తిరిగి ప్రభుత్వానికి డబ్బులు ఇవ్వని పక్షంలో వారు పొందిన డబ్బులకు సమానమైన వారి ఆస్తిని సైతం అటాచ్ చేసే అవకాశాలను అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. అధికారులు భూసేకరణలో సుమారు రూ.9 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు గుర్తించారని విశ్వసనీయ సమాచారం.




**అసలుకు ఎసరు.. కొసరుకు డబ్బులు** ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ కోసం సేకరించిన మొత్తం 330,34 ఎకరాల్లో కేవలం 150 నుండి 160 ఎకరాల్లో మాత్రమే ఆసైన్డ్ రైతులు ఉన్నారు. అయితే అసలు రైతు కన్నా కొసరు రైతులు ఎక్కువగా పుట్టుకొచ్చారు కాదు కాదు కాదు పుట్టించారు. ఈ విస్తీర్ణానికి మాత్రమే రైతులకు పరిహారం అందించాలి. కానీ అధికారులు మాత్రం 240 ఎకరాలకు పరిహారం అందించినట్లు రికార్డుల్లో పేర్కొంటున్నారు. ఇప్పటికీ సుమారు 15 మంది ఆసైన్డ్ రైతులు తాము సాగు చేస్తున్న 25 ఎకరాలకు ఇప్పటికీ పరిహారం అందలేదు. దీంతో వారు నేటికీ ఇదే పొలాల్లో సాగుచేస్తు కబ్జాలో ఉన్నారు. మరికొంత మంది రైతులకు రికార్డు ప్రకారం 3 ఎకరాలు ఉంటే వారికి 1 ఎకరానికి మాత్రమే పరిహారం. అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అసైన్డ్ పట్టాలు, కబ్జాలో లేని వారికి మాత్రం రెండు, మూడెకరాలకు కూడా పరిహారం అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల తీరుతో నిజమైన అసైన్ రైతులకు అన్యాయం జరిగిందని వాపోతున్నారు. గతంలో సిద్ధాపూర్ గ్రామంలో చేపట్టిన భూసేకరణలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో 30 మంది రైతులకు నోటీసులు జారీ చేశాం వారిని విచారించి పూర్తి వివరాలు పరిశీలించడం జరిగింది. దాదాపుగా విచారణ చివరి దశకు చేరుకుంది. అనర్హులుగా గుర్తించిన వారి నుండి డబ్బులను రికవరి చేసేందుకు చర్యలు. తీసుకుంటున్నాం.–అసైన్డ్ పట్టాలు, కబ్జాలో లేని వారికి మాత్రం రెండు, మూడెకరాలకు కూడా పరిహారం అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల తీరుతో నిజమైన ఆసైన్డ్ రైతులకు అన్యాయం జరిగిందని వాపోతున్నారు.

**ఆర్డీవో సరిత ఏమన్నారంటే..** గతంలో సిద్ధాపూర్ గ్రామంలో చేపట్టిన భూసేకరణలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో 80 మంది రైతులకు నోటీసులు జారీ చేశామని షాద్ నగర్ ఆర్డీవో ఎన్ ఆర్ సరిత తెలిపారు. రైతులను విచారించి పూర్తి వివరాలు పరిశీలించడం జరిగిందనీ, విచారణ చివరి దశకు చేరుకుందనీ ఆనర్హులుగా గుర్తించిన వారి నుండి డబ్బులను రికవరి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు. దాదాపు 9 కోట్ల రూపాయల అవకతవకలు జరిగాయని ఆమె పేర్కొన్నారు.

**ప్రభుత్వం ఎవరిని వదలదు – షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** గత ప్రభుత్వం సిద్ధాపూర్ ప్రాంతంలో చేపట్టిన అసైన్డ్ భూసేకరణలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందరు నాయకులు కుట్రతో తప్పుడు జాబితాను తయారు చేసి పరిహారాన్ని కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయనీ ప్రస్తుతం విజిలేన్స్, ఇతర శాఖల అధికారులకు విర్యాదు చేశాం అన్నారు. భూసేకరణపై విచారణ ఇప్పటికే పూర్తయిందని, అనర్హులుగా గుర్తించిన వారి నుండి అధికారులు పరిహారంను రీకవరి చేయనున్నారనీ, ప్రభుత్వం అక్రమాలు చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టబోదని వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు..

# డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపిన దమ్మున్నోడు రేవంత్ రెడ్డి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నాయకులు, సెలబ్రిటీలు సైతం డ్రగ్స్ కు బానిసలు అయ్యారు**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన విమర్శలు**

**యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "డ్రగ్ ఫ్రీ" షాద్ నగర్ కార్యక్రమం**

**యాంటి నార్కోటిక్ బ్యూరో పి సీతారాం, సైదులు, డీఎస్పీ సైదులు, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ తదితరులు**

**డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిం చడమే అందరి లక్ష్యమని అధికారుల పిలుపు**

**1500 మంది విద్యార్థులతో డ్రగ్స్ ఫ్రీ షాద్ నగర్ కార్యక్రమం విజయవంతం**

**విజయ కార్డియాక్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చందూలాల్ రాథోడ్ సౌజన్యంతో కార్యక్రమం**

**యూత్ కరేజ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే, పోలీసు శాఖ**








తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందాలు నడిచాయని, నాయకులు సైతం డ్రగ్స్ కు బానిసలు అయ్యారని భవిష్యత్తు ఉన్న రాష్ట్రాన్ని నాశనం చేశారని యువత మత్తు వైపు ప్రేరేపితం చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో దమ్ము ధైర్యంతో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణగా మార్చేందుకు ఉక్కు పాదం మోపారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఈడెన్ ప్లాజాలో యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక విజయ కార్డియాక్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చందూలాల్ రాథోడ్ సౌజన్యంతో సుమారు 1500 మంది విద్యార్థులతో "డ్రగ్స్ ఫ్రీ షాద్ నగర్" కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఫౌండేషన్ సభ్యులు ఆహ్వానించగా యాంటి నార్కోటిక్ బ్యూరో పి సీతారాం, సైదులు, డీఎస్పీ సైదులు, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్ స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిం చడమే అందరి లక్ష్యమని అన్నారు. యాంటీ డ్రగ్ సమాజాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని మత్తుకు బానిసలుగా మారి వారి ఆశయాలను వమ్ము చేయకూడదని ఎమ్మెల్యే కోరారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో డ్రగ్స్ గంజాయి తదితర మొత్తుపదార్థాలు విచ్చలవిడిగా వాడేవారని, కానీ ముఖ్యమంత్రి రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో వాటిని నిర్మూలించేందుకు డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాయకులు సైతం డ్రగ్స్ కు బానిసలు అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. యాంటి నార్కోటిక్ బ్యూరో పి సీతారాం, సైదులు, డీఎస్పీ సైదులు, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం అయ్యా బాధ్యతగల సంస్థలకు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ నో లజ ం గా మారాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు. యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయా శాఖల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ చందులాల్ రాథోడ్, ప్రముఖ మహిళ న్యాయవాది సబియా సుల్తానా, చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, అదేవిధంగా యూత్ కాలేజ్ అసోసియేషన్ నిర్వాహకులు ఉస్మాన్, సోహెల్, ముతలీఫ్ జామి, వంశీ కృష్ణ, అక్రమ్, షోయబ్, నాగరాజ్, ఫిరోజ్ పాల్గొన్నారు..

## అంబటి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఈటల రాజేందర్





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం లోని మూసాపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ కుటుంబాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం పరామర్శించారు. అంబటి శ్రీనివాస్ తండ్రి అంబటి మల్లేష్ ముదిరాజ్ మృతి చెందారు. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి లోకసభ సభ్యులు ఈటల రాజేందర్ భవానినగర్ లోని అంబటి శ్రీనివాస్ నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈటల రాజేందర్ కీ.శే మల్లేష్ ముదిరాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అంబటి శ్రీనివాస్ తో పాటు ఆయన తల్లి లక్మమ్మ తో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. అంబటి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



# దళిత వాడకు కంచె..!

**"బూర్గుల"లో దళితుల పై దారుణం**

**పశువుల మంద స్థలం మాదే అంటూ కంచె**

**ఆరు నెలలుగా దళితవాడకు "చుట్టూరా కంచె"**

**దళితులు ఇండ్ల నుండి బయటకు రాకుండా అడ్డంగా దాష్టీకం**

**మూడు నెలల క్రితం కంచే దాటుతూ వైర్లు తగిలి దళిత చెన్నయ్య మృతి**

**స్వాతంత్ర్య సమర యోధుడు, బూర్గుల నర్సింగరావు కుటుంబ సభ్యుల చర్యలతో గ్రామస్తుల మనస్తాపం**

**ఆరు నెలలుగా అవస్థలు పడుతున్న దళితులు**

**ఇంటి నిర్మాణం కోసం కంచెను ముట్టుకున్న పాపానికి కులం పేరుతో దూషిస్తూ, బండ బూతులు**

**కంచె తొలగిస్తే.. మీ ఇండ్లలో వస్తే ఊరుకుంటారా..**

**మీ పశువులను మా వద్ద కట్టేయండి కంచే తీసుకోండి..**

**బూర్గులలో దళితులపై జరుగుతున్న దారుణాల పట్ల ప్రత్యేక కథనం**













స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకుడు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో అతను కీలక పాత్ర పోషించాడు. రక్షణ కౌలుధారు చట్టాన్ని అమలు చేయాలని ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించాడు అతను ఎవరో కాదు బూరుగుల నర్సింగరావు.. ఆయన ఆశయ సాధనకు పని చేయాల్సిన కుటుంబ సభ్యులు కొందరు ఈ జాగా మాది మా నిర్ణయానికి ఎవరు అడ్డు చెబుతారు అనే ధోరణితో దళితవాడలో చుట్టూరా కంచే నిర్మించి పైశాచిక ఆనందం పొందిన వ్యక్తుల తీరుపై బూర్గుల గ్రామ దళితులు రగిలిపోతున్నారు. నవ సమాజ నిర్మాణం, సమ సమాజ ఏర్పాటు కోసం కృషిచేసిన కీర్తిశేషులు తొలి ముఖ్యమంత్రి బూరుగుల రామకృష్ణారావు స్వగ్రామం బూర్గులలో ఆయన స్వయాన బంధువులే ఇలాంటి చర్యలకు పాల్పడతారని తాము కలలో కూడా ఊహించలేదని గ్రామస్తులు బాధిత దళితులు మనస్థాపం చెందుతున్నారు. ఈ స్థలం మాది అంటూ చుట్టూ కంచె వేయడం అవి దళితుల ఇండ్ల గడపలకు అడ్డంగా మారడం లాంటి వికృత చేష్టలు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రానికి కూత పెట్టు దూరంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు బూర్గుల రామకృష్ణారావు స్వగ్రామం బూర్గులలో చోటుచేసుకున్నాయి. **అసలు విషయం ఏమిటంటే..**ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో సర్వేనెంబర్ 130లో స్వాతంత్ర సమరయోధుడు బూర్గుల నర్సింగరావు ఈ స్థలాన్ని గ్రామ అవసరాల నిమిత్తం అందజేశారు. రెవెన్యూ రికార్డులలో కూడా పశువుల మంద స్థలంగా రికార్డుకు ఎక్కింది. ఇక్కడ గ్రామపంచాయతీ వారు అనాదిగా నాలుగు బోర్లు వేయించారు. ప్రస్తుతానికి గ్రామానికి నీటి సరఫరా కూడా ఈ స్థలంలో నుండే జరుగుతుంది. అంతేకాదు పశువుల మంద ఉండడానికి వాటికి నీటి అవసరాలు తీర్చేందుకు ఓ తొట్టిని కూడా నిర్మించారు. చాలాకాలంగా గ్రామ అవసరాలకు 4బోర్లు ఉపయోగపడుతున్న ఈ భూమికి ఆనుకొని దాదాపు చాలామంది దళితులు ఇల్లు నిర్మించుకొని అక్కడ జీవిస్తున్నారు. ఈ స్థలం నుండి గ్రామంలోకి రాకపోకలు జరుగుతుంటాయి. ఎంతో దూర దృష్టితో బూర్గుల నర్సింగరావు కొంత స్థలాన్ని మాత్రమే గ్రామ మధ్యలో పశువుల మంద పేరిట వాటి అవసరాల కోసం కేటాయించారు. **ఇప్పుడేం జరిగిందంటే..** సర్వేనెంబర్ 130లో గల సుమారు 20 గుంటల పైచిలుకు స్థలం మాదేనని నరసింహారావు కోడలు విజయలక్ష్మి ఈ స్థలానికి చుట్టూ కంచే నిర్మించారు. ఇందులోనే గ్రామపంచాయతీ నాలుగు బోర్లు ఉండడం గమనార్హం. అంతేకాదు పశువులకు నీటి తొట్టి కూడా ఈ స్థలంలోనే ఉంది. ఇక ఈ కంచెకు అటువైపుగా దళితుల ఇండ్లు ఉన్నాయి. పేద ప్రజలకు అండగా ఇన్నాళ్లు బూర్గుల నర్సింగరావు కుటుంబం నిలబడింది. ఇప్పుడు ఉన్నఫలంగా ఆయన సమాజం కోసం కేటాయించిన ఒక ఎకరా 10 గుంటల భూమిలో ఇప్పటికే ఎందరో పక్క ఇండ్లు కూడా నిర్మించారు. మిగిలిన స్థలంలో గ్రామపంచాయతీ తమ అవసరాలకు ఈ స్థలాన్ని వాడుకుంటుంది. ఇందులోనుండి అవతలి వైపు ఉన్న దళితులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. హఠాత్తుగా ఆరు నెలల క్రితం ఈ స్థలం మాదేనని చుట్టూ కంచ నిర్మించారు. దీంతో అవతలి వైపు ఉన్న దళితుల ఇండ్లకు రాకపోకలు తెగిపోయాయి. ఇనుప కంచెను దాటేందుకు వైర్ల కింది నుండి ఎన్నో గాయాలపాలై బతుకు జీవుడా అంటూ ఇప్పుడు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇది ఏం వైపరీత్యమో ఇంకేంటో తెలియదు కానీ హైటెక్ యుగం వైపు వెళ్తున్న ఈ సమాజంలో ఇలా దళితులు అంటూ వారిని గిరిగిసి మరి రాకపోకలు నిషేధించడం సమంజసం కాదని అంటున్నారు. బూర్గుల నర్సింగరావు చేసిన దేశసేవ సమాజసేవ ముందు ఇలాంటివి బయటపెట్టి ఎందుకు ఆయన పేరు ప్రతిష్టలకు ఆయన కుటుంబానికి మచ్చ తేవాలని కొంతకాలంగా ఆగామని కానీ ఇప్పుడు విజయలక్ష్మి ఫోన్ నుండి గ్రామానికి చెందిన హరి అనే యువకుడికి ఒకరు ఫోన్లో దూషించడం కులం పేరుతో తిట్టడం లాంటి చర్యలతో గ్రామం అట్టుడుకుతుంది. హరి అనే యువకుడు అవతలి వైపు ఇల్లు కట్టుకుంటున్నాడు. తన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఒకవైపు ఫినిషింగ్ వైర్ ను తొలగించి అందులోకి రాకపోకలు చేస్తున్నాడు. ఈ వైరు ఎందుకు తొలగించావంటు విజయలక్ష్మి ఫోన్ చేయగా ఆమె ఫోన్ మరొకరు లాగుకొని బండ బూతులు తిట్టాడు. అతను అజయ్ బాబు అని బాధితులు పేర్కొంటున్నారు. కులం పేరుతో దూషించాడు. ఫినిషింగ్ వైరును తీయాలంటే మీ పశువులను మా వద్ద కట్టేయండి లేదా మీ ఇంట్లోకి వచ్చి నేను ఉంటా మీరు ఊరుకుంటారా అంటూ హుకుం జారీ చేశాడు. ఫోన్లో మాట్లాడిన ఈ మాటలను మన బూర్గుల గ్రామ వాట్సాప్ గ్రూప్ లో పెట్టడంతో ఈ విషయం బయటి సమాజానికి పొక్కింది. **దారుణంగా అవమానిస్తున్నారు**మమ్మల్ని దళితులని చిన్నచూపు చూస్తున్నారని దారుణంగా అవమానిస్తున్నారని బూర్గుల రామకృష్ణారావు నర్సింగరావు లాంటి పెద్దమనుషుల ముఖాలు చూసి వారు చేసిన సేవ చూసి మేము ఏం చెప్పాలో కూడా తెలియట్లేదని గ్రామ దళితులు చెన్నమ్మ చంద్రయ్య ఈశ్వరమ్మ బాలమ్మ పెద్ద జంగయ్య రామయ్య చిన్నకృష్ణయ్య పెద్ద కృష్ణయ్య చెన్నయ్య రామకృష్ణ ఆంజనేయులు తదితర దళితులు మీడియా ముందు వాపోయారు. కులం పేరుతో దూషించడమే కాకుండా తమను నీచంగా చూస్తున్నారని తమ పశువులను కట్టివేస్తే కంచే తీస్తామని లేకపోతే మీ ఇండ్లలో వచ్చి ఉంటామని నీచంగా మాట్లాడారని బాధితులు ఆరోపించారు. **కొమ్ముగారి చెన్నయ్య మృతి**మా ముసలోడు ఇనుప కంచే దాటుతూ రాతి స్తంభం ఇనుప వైర్లు తగిలి గాయాలపాలై మృత్యువాత పడ్డాడని బాధితురాలు కొమ్ముగారి చెన్నమ్మ మీడియా ముందు బోరున విలపించింది. అయినా తాము బూర్గుల నర్సింగరావు సేవలు గుర్తించుకొని దొరలపై ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఆమె అమాయకత్వంగా మీడియా ముందు పేర్కొంది. చీటికిమాటికి పోలీసులు వచ్చి కంచ గురించి ఎవరు డిస్టర్బ్ చేయొద్దని చెప్పి వెళ్లారని పోలీసులను పెట్టి తమను బెదిరిస్తున్నారని దళితులు వాపోయారు. తమను అవమానించిన తాము పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయలేదని అది వారిపై మాకు ఉన్న అభిమానమని ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం. తామే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు తలుచుకుంటే చేసేవారిని కానీ తాము మంచితనంతో వ్యవహరిస్తున్నామని తమ మంచితనాన్ని అసలాగా చేసుకుని గ్రామానికి కేటాయించిన భూమిని తిరిగి లాక్కొని కంచె వేయడం తమ రాకపోకలకు ఇబ్బంది సృష్టించడం ఏం మానవత్వమని ఆమె ప్రశ్నించారు. **గ్రామంలో గరం గరం** గ్రామానికి చెందిన దళిత యువకుడు హరిని పులనాడిన వ్యవహారంలో విజయలక్ష్మి తిరుపతి గ్రామస్తులు ఆక్షేపన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సంబంధించిన వాట్సప్ గ్రూపులో తిట్టిన ఆడియో రికార్డును వేయడంతో అందరూ ఇది విని నిట్టూరుచుతున్నారు. ఇదేం పద్ధతిని మండిపడుతున్నారు. ఒక వ్యక్తి చనిపోయిన ఎంతోమంది రాకపోకలు లేకుండా ఇబ్బంది పడుతున్న ఏనాడు పల్లెతి మాట అనలేదని కానీ ఘోరంగా తిట్టిన ఈ ఆడియోలు విని మాత్రం దళితులు ఇప్పుడు హాలో షాద్ నగర్ కేపీ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వెంకటయ్య గౌడ్, బాధితుడు హరి, రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ.. తమ ఆవేదన మీడియా ముందు వినిపించారు. ఈ స్థలంలో బూరుగుల నర్సింగరావు లైబ్రరీ నిర్మించాలని ఆయన ఆశయమని అదేవిధంగా పశువుల మంద కోసం కేటాయించిన ఈ స్థలాన్ని ఇప్పుడు స్వాధీనం చేసుకొని తమను చిన్నచూపు చూడడం జరిగిందని వారు ఆవేదన చెందారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన బోర్లు ఇందులోనే ఉన్నాయని గ్రామానికి నీటి సరఫరా చేయడానికి వచ్చే సిబ్బంది పట్ల కూడా బెదిరింపులకు దిగుతున్నారని ఇది చాలా దారుణమని వారు వాపోయారు. దీనిపై ఆయా రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు న్యాయం చేయాలని ప్రభుత్వం తమకు దారి చూపాలని దళితులు వేడుకుంటున్నారు.

# ఇరిగేషన్ శాఖలో వేగంగా ప్రతిపాదనలు

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 4:** జహీరాబాద్ డివిజన్ ఇరిగేషన్ శాఖలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అనేక ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతధికారులకు నివేదిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఇరిగేషన్ శాఖ అధికారులు డివిజన్ లో ఉన్న చెరువులు, కుంటలు, చెక్ డాం, ఇరిగేషన్ కెనాల్, ఫీడర్ ఛానల్ పనులకోసం ప్రతిపాదనలు తయారు చేసి అధికారులకు నివేదించారు. మొగుడంపల్లి మండలానికి సంబంధించి గోపనపల్లి, జాడిమల్కాపూర్, గౌసాబాద్, సజ్జరావు పేట్ తాండ చెరువుల అభివృద్ధికోసం ఆ ఎ ఇ ఇ లు జగన్నాథ్, అయూబ్ లలితలు ప్రతిపాదనలు తయారుచేశారు. జహీరాబాద్ మండలంలో నారింజ బారేజ్ మరమ్మతులతో పాటు ఆ బారేజ్ దిగువన బుర్దిపాడ్, బుచనెల్లి, సత్వార్, చిరాగపల్లి లలో 40 నుండి 60 మీటర్ల వెడల్పుతో చెక్ డాం లు, అలాగే ఖాసీంపూర్, దిడిగి,మల్చల్మా, శేఖపూర్ చెరువుల మరమ్మతులకు గాను ఎ ఇ ఇ లు పాండు, జానకిరామ్ లు ప్రతిపాదించగా కోహిర్ మండలం లో గోటిగార్పల్లి పెద్దచెరువు, పర్సపల్లి, బడంపేట్ చెరువులకు ఎ ఇ ఇ లు రవీందర్, శ్రీనివాస్ లు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఝరాసంగం మండలానికి గాను ఏడాకులపల్లి, మెదపల్లి, వనంపల్లి, ఈదులపల్లి, చిల్కపల్లి, గంగాపూర్, బొపనపల్లి, ప్యాలవరం చెరువులకు సంబంధించిఎ ఇ ఇ లు తేజశ్రీ, శ్రీలత, సాయికృష్ణ లు ప్రతిపాదనలు తయారు చేశారు. రాయికోడ్ మండలంలో కుష్నూర్, ఔరంగ్ నగర్, హస్నాబాద్, సింగితం, కర్చల్,నాగనపల్లి, రాయిపల్లి, రాయికోడ్, ఇందూర్, నాగవార్ మందాపూర్ గ్రామాలలోని చెరువులు, చెక్ డాం మరమ్మతులు, నిర్మాణాలకు గాను ఎ ఇ ఇ లు అంజన్న, స్వప్న లు ప్రతిపాదించగా న్యాల్కల్ మండలంలో చీకుర్తి, చేనిగేపల్లి, హద్నూర్, గంగ్వార్, మరియంపూర్ చెరువులకు గాను ఎ ఇ ఇ లు అలేఖ్య, కార్తీక్ లు ప్రత్తిపాదనలు తయారుచేశారు. ఈ అభివృద్ధి పనులకు సంబంధించి జహీరాబాద్, ఝరాసంగం, రాయికోడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జనార్ధనరావు, భార్గవి, రాజ్యలక్ష్మి లు క్షుణ్ణంగా తనిఖీ చేసి, అవసరమైన చోటల్లా స్వయంగా పరిశీలన జరిపి రైతులకు, ఆయా ప్రాంతాలలోని ప్రజలకు సౌకర్యవంతంగా ఉందా లేదా అనే అంశాలను పరిగణలోకి తీసుకొని ఫైనల్ చేశారు. ఇందుకు టెక్నికల్ సిబ్బంది రఘు, జహీర్, నర్సింలు, ప్రసాద్, నవాజ్ లు సహకరించారు.సాంకేతిక అనుమతులకోసం ఎస్టిమేటలకు అవసరమైన నివేదికలకోసం







## రాంకీ పల్స్ విల్లాస్‌లో ఎల్ రాజా నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని శాతవాహన నగర్ రామ్కి ఫల్స్ విల్లాస్ లో సీనియర్ నాయకులు ఎల్ రాజా నూతన గృహప్రవేశ వేడుక లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు రాజాని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేడుకలో వేడుకలో పాల్గొన్న మిత్రులను అందరిని ఆప్యాయంగా పలకరించారు.



## వివేకానంద నగర్‌లో రోడ్డు పనులను ప్రారంభించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ, వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. వివేకానంద నగర్ కాలనీ పలు వీధుల్లో నిర్వహించనున్న రోడ్డుల నిర్మాణానికి రూ. 65.40 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిలుగా పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కలిసి శిలాఫలకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా, వివేకానంద నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలి

● ఇంటర్ప్రీ నియర్ షిప్ సాధించడానికి సింబియాసిస్ యూనివర్సిటీ మెరుగైన వేదిక ● విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ● రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేస్ రంజన్ ● సమాజంలో ఉన్నతమైన జీవనం కొనసాగించాలి ● క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేదించాలి ● సైబర్ క్రైమ్ డిసిపి సాయి శ్రీ ● అట్టహాసంగా ప్రారంభమైన సింబయోసిస్ దీక్షారంబ్ - 2025 వేడుకలు



నేటి యువత తమకు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పిలుపునిచ్చారు. సోమవారం నందిగామ మండలంలోని సింబయోసిస్ డీమ్డ్ యూనివర్సిటీలో ఎస్ ఐ టి డైరక్టర్ డాక్టర్ రజినీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షారంబ్ - 2025 ప్రారంభోత్సవ వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆగస్టు 4 నుండి 16 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల్ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పాటు కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిసిపి సాయి శ్రీ, యూఎస్ ఆర్మీ రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ విజయకుమార్ మిశ్రా, ప్రముఖ సంస్థ



జెలిస్ ఇండియా హెడ్ వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం దీక్షారంబ్ వేడుకలో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జేయేస్ రంజన్ మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు అందించారు. గతంలో తాను త్రిబుల్ ఐటీల్లో జరిగే సమావేశాలకు హాజరయ్యే వాడినని ఆ సమయంలో అక్కడ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసుకున్న వారికి వచ్చిన ప్లేస్మెంట్ గురించి ఒకరి యాజమాన్యాలు తెలిపేవన్నారు. అయితే ఉన్న విద్యార్థుల్లో ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్లేస్మెంట్లు రానివారు ఎంతమంది ఉన్నారు..? వారికి ప్రెస్ మీట్ రాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకునే వాడినని చెప్పుకొచ్చారు. ఆ సందర్భంలో తనకు తెలిసిన విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. అక్కడ చదివిన విద్యార్థులు ఎక్కువగా సొంతంగా ఇంటర్ పెర్నియర్ షిప్ ( ఏదైనా కొత్త ప్రాజెక్టు ద్వారా సొంతంగా ఉద్యోగాల కల్పన వంటి అంశాలు) పై మక్కువ చూపడం, మరి కొంతమంది ఉన్నచ చదువుల కోసం ఇతర దేశాలకు, సొంత కంపెనీలు ప్రారంభించేందుకు మక్కువ ఉన్నవారు ఆ ప్లేస్మెంట్లకు దూరంగా ఉన్నట్లు తెలిసింది అన్నారు. ఎంటర్పెర్నియర్ షిప్ కోసం



ఒక ప్రత్యేక వ్యవస్థ అవసరమవుతుందని ఇందుకోసం ప్రత్యేకంగా ప్లేస్మెంట్స్ సెల్ తో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటివి ఎన్నో అవసరమవుతుందని, వాటిని వెతుక్కుంటూ కొంతమంది విద్యార్థులు ఎక్కడెక్కడికో పరుగులు పెడుతున్నారన్నారు. హైదరాబాద్ కు చేరువలో ఉన్న సింబయోసిస్ యూనివర్సిటీలో ఎంటర్ప్రెర్నియర్షిప్ వంటి లక్ష్యాలను సాధించేందుకు అన్ని సౌకర్యాలు కలిగి ఉండటం చూసిన తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. సింబయోసిస్ యూనివర్సిటీని ఎంచుకుని విద్యార్థుల తల్లితండ్రులు మంచి నిర్ణయం తీసుకున్నారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకొని విజయం దిశగా అడుగు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం సైబర్ క్రైమ్ డిసిపి సాయి శ్రీ మాట్లాడుతూ జీవితం అనేది కేవలం చదువు, జాబ్, డబ్బు సాధించడం మాత్రమే కాదని, మన జీవితంలో జరిగే ప్రతి సంఘటన సమాజానికి ముడిపడి ఉంటుందన్నారు. ప్రతి మనిషి జీవితంలో శ్రద్ధ, ఆసక్తి , క్రమశిక్షణ వంటి అంశాలు ఎంతో ముఖ్యమన్నారు. చదువుతోపాటు సమాజంలో ఉన్నతమైన జీవనం సాగించే విధంగా ప్రతి ఒక్కరూ తమ విధివిధానాలను రూపొందించుకోవాలని తెలిపారు.

---

## వాసవి విద్యా ట్రస్ట్ ద్వారా 37 మంది విద్యార్థులకు రూ. 8.5 లక్షల స్కాలర్షిప్ పంపిణీ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వాసవి విద్యా ట్రస్ట్ ప్రతియేటా చేపడుతున్న విద్యా ప్రోత్సాహ కార్యక్రమం కింద ఈ ఏడాది 37 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ. 8.5 లక్షల స్కాలర్షిప్లను పంపిణీ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ దుబ్బా అనిల్, చైర్మన్ కోతమాను మురళీధర్, అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం, ఖజాంచి మాచికాంతి వెంకట్రమణ పాల్గొని చెక్కులను విద్యార్థులకు అందజేశారు. విద్యా రంగ అభివృద్ధికి, విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రాజకీయాల్లో లోపించిన విలువలు

**గాంధీజీ ఆశయాలకు కట్టుబడ్డ మండలి శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగష్టు 04:** ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన




వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్య శాఖ మంత్రిగా పని చేసే సమయంలో.. అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. తెలుగు భాషా సంస్కృతికి పని చేసిన వ్యక్తి ఆయన అని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. మండల కృష్ణారావు లక్షణాలు కుమారుడు మండల బుద్ధ ప్రసాద్కి కూడా వచ్చాయని ప్రశంసించారు. దేశంలో కుటుంబ వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు. అమెరికాలో తెలుగు వారి తలసరి ఆదాయం ఆ దేశం కంటే ఎక్కువ వస్తుందని చెప్పారు. అమెరికాలో ఇండియన్స్కి ఉద్యోగాలు ఇవ్వొద్దంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాత్కాలింగా చెప్పినా.. మనం లేకపోతే వాళ్లకి పనులు జరగవని వివరించారు. మన అవసరాలు వాళ్లకు ఉన్నాయి ఇవి మర్చిపోతు న్నారన్నారు. ఒకప్పుడు బిల్ గేట్స్ ఒక మాట అన్నారు... ప్రభుత్వం ఆంక్షలు పెడితే తాను ఇండియా వెళ్లి కంపెనీ పెడతానని చెప్పి.. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## మొగులమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీ లో ముప్పై ఆరు లక్షల యాభై వేల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. అదేవిధంగా కాలనీ లో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి మరియు ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంట్, గ్యాస్, సన్న బియ్యం వంటి మొదలగు పథకాలతో ప్రజలు ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలియచేసారు. అలాగే నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్, జాన్, శ్యాముల్, మహేష్, బషీర్, విక్రమ్, ఆయుబ్, నరేష్, రఫీ, పాషా.మియా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యారేజీల నిర్మాణంలో కెసిఆర్దే తుది నిర్ణయం



● కాళేశ్వరం నివేదికపై అధికారుల కమిటీ అధ్యయనం

**హైదరాబాద్, ఆగష్టు 04:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ-నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు- ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ- వెల్లడించింది.

## స్కూటీని ఢీకొన్న లారీ

● ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

**పార్వతీపురం,ఆగష్టు 04:** ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు వందలాది కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూటీని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు గిరిజన విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు కొరిసిల గ్రామానికి చెందిన కార్తీక్, ఉదయ్, జగన్ గా గుర్తించారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు ఉన్నారు. ఉదయ్ కిరణ్ ఇంటర్ సెకండియర్ చదువుతుండగా, కార్తీక్ పాలిటెక్నిక్, జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.



## సనా అరబిక్ రెస్టారెంట్ నూతన రుచులను పట్టణ వాసులకు అందించాలి



**ప్రొద్దుటూరు ఆగస్టు 04:-** సనా అరబిక్ రెస్టారెంట్ నూతన రుచులను పట్టణ వాసులకు అందించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. స్థానిక సుందరాచార్యుల వీధిలోని ఎస్.కె. గ్రాండ్ వద్ద ఏర్పాటు చేసిన సనా అరబిక్ రెస్టారెంట్ ను ఆదివారం రాత్రి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వీరి గత బ్రాంచ్ ల మాదిరి గానే ఈ బ్రాంచ్ కూడా విశేష ఆదరణ పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సురేష్ నాయుడు, వి.ఎస్. ముక్తియార్, నిర్వాహకులు పాల్గొన్నారు.

## శివోహం కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ



**ప్రొద్దుటూరు ఆగస్టు 04:-** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ప్రతి సోమవారం శివోహం కమిటీ వారు నిర్వహించే అన్నప్రసాద సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 500 మంది ప్రజలు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ దాదాపు గత 4 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు ప్రతి సోమవారం పేద ప్రజలను ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేసే సుదూర ప్రాంత ప్రజల కోసం అన్నప్రసాదం అందించడం ఆనందకరమన్నారు. శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్ రెడ్డి ఆశయాలు ఆచరణీయం

**● ఆయన చూపిన బాటలోనే ప్రజా సమస్యలపై పోరు**



**పత్తికొండ ఆగస్టు 04:-**మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్ రెడ్డి ఆశయాలు ఆచరణీయం అని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన పోరాట ప్రతిమ మరువలేనిదని సిపిఐ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, సిపిఎం నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి ఎస్టి సెల్ నాయకులు సోమ్లా నాయక్, వైసీపీ నాయకుడు కారం నాగరాజు లు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ సిపిఎం కార్యాలయంలో ఈశ్వర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1967 లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది ఆయన ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటం సాగించారన్నారు. ప్రజలకు సాగు, తాగునీటిపై పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ఆయన హత్య కాబడిన అనంతరం ఆయన ఆశయాలను స్మరించుకుంటూ ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటాలు సాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో పోటీల్లో గెలుపొందిన విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసలు



**కర్నూలు ఆగస్టు 04:-** సోమవారము ఉదయము భాస్కర్ నగర్ లో ఉన్న చైతన్య స్కూల్ కే2 బ్రాంచ్ లో టైక్వాండో పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థి మల్లికార్జున కు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం ప్రశంసించి అభినందించారు. సోమవారం స్థానిక పాఠశాలలో చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న విద్యార్థికి మెడల్ సర్టిఫికేట్ అందజేసి ప్రత్యేకతగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైతన్య స్కూల్ విద్యాసంస్థల్లో క్రీడలకు ప్రాధాన్య ఇస్తున్నారని తెలియజేశారు. చిన్నతనం నుంచే టైక్వాండలో రాణించి బ్లాక్ బెల్ట్ సాధించి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణిస్తున్న ఎన్ఎస్ మల్లికార్జున్ ను ప్రత్యేకత అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి రాజేష్,టి వెంకటేశ్వర్లు, టైక్వాండో శిక్షలు టి అజయ్, అభినందించారు.

## మన బడి-మన భవిష్యత్

**గాలివీడు ఆగస్టు 04:-** గాలివీడు మండల్ ప్రజా పరిషద్ కార్యాలయం నందు విద్యా సంబంధిత కార్యక్రమలైన విద్యార్థుల ఎన్రోల్మెంట్,ప్రగతి,మన బడి-మన భవిష్యత్, మధ్యాహ్న భోజనం, పిల్లల డ్రాప్ ఔట్స్, రోగ నిరోధక, రక్తహీనత పరీక్షలు, మందులు, మాత్రలు మరియు స్కూల్ టాయిలెట్ శుభ్రత పై అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది కార్యాచరణ పై సమీక్షించి, చర్చించడం జరిగింది. ఈ మీటింగ్ కు ఎంపీడీఓ కే. చంద్ర మౌళీశ్వర్, ఎం ఈ ఓ -1 పి. నాగరాజు మరియు ఎం ఈ ఓ -2 వి. శ్రీనివాసులు, గాలివీడు మండలం అన్ని హై స్కూల్ హెడ్ మాస్టర్స్, హెడ్ టీచర్స్, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.



# పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ఆగస్టు 04:-** పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.ఈ రోజు ఎక్కువగా పిజిఆర్ఎస్ లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, గురుకుల పాఠశాలల సీట్లు అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు. ఈ అర్జీలకు సంబంధించిన శాఖల అధికారులు ప్రతి కేసు పై ప్రత్యేక దృష్టి సారించి, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.తల్లికి వందనం గ్రీవెన్స్ కు సంబంధించి ఎంపీడీవో ల పరిధిలో పెండింగ్ ఉన్న అర్జీలను జిల్లా పరిషత్ సీఈఓ, తహసీల్దార్ ల వద్ద పెండింగ్ లో ఉన్న అర్జీలను డి ఆర్ ఓ పర్యవేక్షించి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వీటిని పరిష్కరించకపోతే మళ్లీ మళ్ళీ ఇవే సమస్యలు వస్తున్నాయన్నారు. రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ లు ఏ విధంగా పరిష్కరిస్తున్నారని పరిశీలించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, పత్తికొండ ఆర్డీఓ లను, గ్రీవెన్స్ స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ అంశం పై వచ్చే వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.ఆడిట్ చేయడంలో దేవాదాయ శాఖ, జిల్లా నీటి వనరుల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, వక్ఫ్ బోర్డు శాఖల వద్ద ఆడిట్ పెండింగ్ లో ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు.అదే విధంగా లాగిన్ లో వచ్చిన అర్జీలను కొన్ని శాఖలు ఎప్పటికప్పుడు చూడడం లేదని, అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 2, సర్వే ఏడి, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పిడి, ఇరిగేషన్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, వక్ఫ్ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.**కలెక్టరేట్ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలి.** కలెక్టరేట్ లో ఉన్న కార్యాలయాల పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగిందని, అయినప్పటికీ, టీ గ్లాసులు,ప్లేట్స్ కిందకు పడేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి నెల 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, అలాంటిది కలెక్టరేట్ పరిసరాలు శుభ్రంగా లేకపోతే ఎలా అని కలెక్టర్ ప్రశ్నించారు.కలెక్టరేట్ కార్యాలయాల పరిసరాల్లో ఎటువంటి చెత్త చెదారం పడవేయకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ హెచ్ఓడి లను ఆదేశించారు.ఈ అంశం పై హెచ్ఓడి లతో సమావేశం నిర్వహించుకుని కలెక్టరేట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. ఎక్కడైనా చెత్త కనపడితే వారి మీద పెనాల్టీ విధించడం తో పాటు డిసిప్లినరీ యాక్షన్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.అలాగే అక్టోబర్ 2 వ తేది నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పై పూర్తి నిషేధం ఉంటుందన్నారు.కలెక్టరేట్ కార్యాలయాల్లో ఇప్పటి నుండే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెన్నా నగర్‌లో దారుణ స్థితి.. కాలువలు లేక మురుగునీరు రోడ్లపైనే...

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష**



**పొద్దుటూరు ఆగస్టు 04:-** మౌలిక వసతుల లేమితో ప్రొద్దుటూరు మండలం, సోమలవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నా నగర్ జనజీవనం అస్తవ్యస్తమైందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన పెన్నా నగర్ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయానా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ ఇక్కడి వీధుల గుండా మురుగునీరు ప్రవహిస్తోందని, ఇలాంటి స్థితిలో ప్రజలు ఎలా జీవించగలరని ప్రశ్నించారు? పాలకులు అధికారులు నిద్రావస్థలో మునిగిపోయారని, ఓట్లకు ముందు మాత్రమే నేతలకు ప్రజలు గుర్తుకు వచ్చి వరాలు గుప్పిస్తారని, గెలిచిన తర్వాత వీరిని పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. ప్రధానంగా ఇక్కడ మురుగునీటి సమస్య ఎక్కువగా ఉందని కనీసం మురుగు కాలువలు కూడా నిర్మించలేని దుస్థితిలో సోములవారి పంచాయతీ ఉందా అని ప్రశ్నిస్తూ.. మురుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడం వలన ఇక్కడి వీధులు దుర్గంధం వెదజల్లుతూ దోమలకు, పందులకు ఆవాసాలుగా తయారయ్యాయని ఇందువలన ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా చిన్నారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని డెంగ్యూ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ఇక్కడి ప్రజలను పట్టి పీడిస్తున్నాయని, మురుగు కాలువల లేమితో త్రాగునీరు కూడా కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, ఇక్కడి ప్రజలకు ప్రతి ఇంటి నుండి రూ.2000 వసూలు చేసి ఇస్తే గాని కాలువలు, రోడ్లు వేయలేమని చెప్పడం మరింత ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ప్రభుత్వ నిధులతో చేయాల్సిన పనులకు ప్రజల దగ్గర డబ్బులు డిమాండ్ చేయడం అమానవీయమని, ఇది పరిపాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు.సోములవారిపల్లె పంచాయితీకి ఇక్కడి ప్రజలు లక్షలాది రూపాయల పన్నులు చెల్లిస్తున్నా, ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నా, అవి ఎవరి జేబులోకి వెళ్తున్నాయో ప్రభుత్వం విచారించాలని డిమాండ్ చేశారు. నాయకుల గృహవాసాల దగ్గర చక్కటి సౌకర్యాలతో వీధులు, మురుగు కాలువలు నిర్మించుకున్నారని, ఇక్కడి ప్రజలను ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప కనీసం మనుషులుగా కూడా గుర్తించటం లేదని ఆయన అన్నారు. పెన్నా నగర్ వాసుల సమస్యలకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో తాము పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా కైనా సిద్ధమే అని ఆయన హెచ్చరించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, పెన్నా నగర్ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం వద్దు


**● కాళేశ్వరం కడితే అభ్యంతరం చెప్పామా..? ● గతంలో వైఎస్ కుటుంబం వార్డు మెంబర్ కూడా గెలవలేక ఉన్నది ● ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ● రాచమల్ల నీ డ్రామాలు ఇక చాల**



**పులివెందుల ఆగస్టు 04:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని తలపెట్టినప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వపు పెద్దలు దానికి అభ్యంతరం చెప్పడం చాలా దారుణమైన విషయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి లోకేష్ బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుతూ మిగులు జలాలను మాత్రమే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల వినియోగించుకుంటారని మాట్లాడడం జరిగిందన్నారు దానిని తెలంగాణ మంత్రులు వ్యతిరేకంగా మాట్లాడుతూ ఇరు ప్రాంతాల ప్రజలను రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడడం తగదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే ఆంధ్ర ప్రాంత ప్రజలు ఏమైనా వ్యతిరేకించారా అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఇరువురు కలిసి ఒక అవగాహనకు వచ్చారని వారి ఆధ్వర్యంలోనే నీటి పంపకాలు జరిగాయని ఈ విషయంపై రాద్ధాంతం చేయడం తగదన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలలో పోటీపై రాచమల్లు ప్రసాదరెడ్డి ఏకపాత్రాభినయం చేశారని పేర్కొన్నారు. రాచమల్ల ప్రసాద్ రెడ్డికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత కూడా లేదన్నారు పులివెందుల ప్రాంతంలో ఇప్పటివరకు జరిగిన ఏ ఎన్నికైన సక్రమంగా జరిగిందా అని ఆయన పేర్కొన్నారు ఓటమి ఎరుగని కుటుంబంగా వైయస్ కుటుంబాన్ని పేర్కొంటున్నారని వార్డ్ మెంబర్ కు కూడా ఓడిపోయిన చరిత్ర వైయస్ కుటుంబానికి ఉందన్నారు వైయస్ విజయమ్మ , వైయస్ వివేకానంద రెడ్డి తదితరులు ఓడిపోలేదా అని ఆయన పేర్కొన్నారు గతంలో వైయస్ కుటుంబం వార్డు మెంబర్లు కూడా ఓడిపోయిందని చరిత్ర తెలుసుకొని రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడాలన్నారు ప్రజాస్వామ్యం బద్ధంగా ప్రస్తుతం ఎన్నికలు జరుగుతూ ఉన్నాయని పోటీ చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది అన్నారు ప్రజల అభిప్రాయం మేరకు గెలుపు ఓటములు ఉంటాయన్నారు గతంలో పులివెందుల మున్సిపల్ ఎలక్షన్లలో అప్పటి కాంగ్రెస్ పార్టీలో ఉ న్నటువంటి వైయస్ కుటుంబం ఏ విధంగా మున్సిపల్ ఎలక్షన్ నిర్వహించిందో ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపల్ కౌన్సిల్ గత ఎన్నికలలో ఏ విధంగా పోటీ చేసిందో అందరిని అడిగి రాజమల్లు మాట్లాడితే బాగుంటుందన్నారు ఆయన పక్కనే ఉన్న సతీష్ రెడ్డినీ పులివెందులలో ఎలక్షన్లు ఏ విధంగా వైఎస్ కుటుంబం జరిపించిందో ఎలాంటి అరాచకాలు పాల్పడిందో సతీష్ రెడ్డిని అడిగి తెలుసుకోవాలని రాజమల్లు ప్రసాద్ రెడ్డి తెలుసుకుంటే బాగుంటుందన్నారు. పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది వయసుకుటుంబమే అని పదేపదే అంటున్నారని పులివెందుల ప్రాంతాన్ని ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు ప్రస్తుతం పులివెందుల ప్రాంతంలో ఏ గ్రామానికి వెళ్లినా కూడా సిసి రోడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు పులివెందుల మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా కూడా అండర్ డ్రైనేజీని తీసి రోడ్లను మరిచారని ఇదేనా వారు చేసిన అభివృద్ధిని పేర్కొన్నారు ఎక్కడ చూసినా కమిషన్ల కోసం కంపెనీలతో కుమ్మక్కై ఆ పనులను పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారన్నారు. కాంట్రాక్టు బిల్లుల కోసమే తెలుగుదేశం పార్టీలో వైకాపా నాయకులను చేర్చుకుంటున్నారని అనడం విడ్డూరంగా ఉందన్నారు సతీష్ రెడ్డి వైకాపాల చేరినప్పుడు ఏ మేరకు కాంట్రాక్టు బిల్లులు ఇచ్చారు చెప్పాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవరెడ్డి మైసూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 58 సంవత్సరాలు!

**● ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఇదే రోజు అంటే ఆగస్టు 4, ● 1967 నాడు నీటిని విడుదల చేసారు**




**ఉరవకొండ ఆగస్టు 04:-** భారతదేశంలో హరిత విప్లవాన్ని సాధించడానికి ప్రారంభించబడిన "ఆధునిక దేవాలయాలు" అని పిలువబడే పెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో నాగార్జున సాగర్ ఆనకట్ట మొట్టమొదటిది . ఇది భారతదేశంలోని మొట్టమొదటి బహుళార్ధసాధక నీటిపారుదల మరియు జలవిద్యుత్ ప్రాజెక్టులలో ఒకటి. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10న అధికారికంగా నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారు. తరువాతి పన్నెండు సంవత్సరాలు కొనసాగింది. రాజా వాసిరెడ్డి రామగోపాల కృష్ణ మహేశ్వర ప్రసాద్, దివంగత ముక్త్యాల రాజాగా ప్రసిద్ధి చెందిన వారి క్రియాశీల రాజకీయ లాబీయింగ్ ద్వారా మరియు ఈ ప్రాజెక్టు కోసం 52 లక్షలు (నేటి డబ్బులో కోట్ల విలువైనది) మరియు 5000 వేల ఎకరాల భూమిని విరాళంగా ఇవ్వడం ద్వారా నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఇది ఆ సమయంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాతి ఆనకట్ట, కానూరి లక్ష్మణరావు ఇంజనీరింగ్ నాయకత్వంలో పూర్తిగా స్థానిక పరిజ్ఞానంతో నిర్మించబడింది. 1955 మరియు 1967 మధ్య నిర్మించబడిన ఈ ఆనకట్ట 11.472 బిలియన్ క్యూబిక్ మీటర్ల (405.1 ఐ 10 9 క్యూ అడుగులు) స్థూల నిల్వ సామర్థ్యంతో నీటి జలాశయాన్ని సృష్టించింది , దీని ప్రభావవంతమైన సామర్థ్యం 6.92 క్యూబిక్ కిమీ లేదా 244.41 టిఎంసిఎఫ్‌టి. ఆనకట్ట దాని లోతైన పునాది నుండి 124 మీటర్లు (407 అడుగులు) ఎత్తు మరియు 1.6 కిలోమీటర్లు (5,200 అడుగులు) పొడవు 26 వరద గేట్లతో 13 మీటర్లు (42 అడుగులు) వెడల్పు మరియు 14 మీటర్లు (45 అడుగులు) ఎత్తు ఉంటుంది. దీనిని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కృష్ణా నదిపై నిర్మించబడ్డ ఆనకట్టల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అతి పెద్దది. ఇది ఒక బహుళార్ధసాధక ప్రాజెక్టు. అప్పటి ఆంధ్రప్రదేశ్ లోని నల్గొండ జిల్లా, గుంటూరు జిల్లా సరిహద్దుల పై నందికొండ వద్ద నిర్మించిన ఈ ఆనకట్టను మొదట్లో నందికొండ ప్రాజెక్టు అని పిలిచేవారు. ఈ ప్రాంతానికున్న చారిత్రక ప్రాధాన్యం వలన ఈ ప్రాజెక్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని పేరుపెట్టారు. నందికొండ గ్రామం నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో ఉంది. ప్రాజెక్టు నిర్మాణానంతరం నాగార్జునసాగర్‌గా ప్రసిద్ధి చెందింది. ఆనకట్టకు ఇరువైపుల దక్షిణ విజయపురి (వి.పి.సౌత్) (గుంటూరు జిల్లా),ఉత్తరవిజయపురిలో భాగంగా పైలాన్ (నల్గొండ జిల్లా), హిల్ కాలనీ (నల్గొండ జిల్లా) ఉన్నాయి.నాగార్జున సాగర్ ప్రస్తుత తెలంగాణ లోని నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా సరిహద్దుల్లో కృష్ణా నదిపై నిర్మింపబడిన ఆనకట్ట వల్ల ఏర్పడిన జలాశయం. ఇది దేశంలోని జలాశయాల సామర్థ్యంలో రెండవ స్థానంలో, ఆనకట్ట పొడవులో మొదటి స్థానంలో ఉంది. కృష్ణా నదిపై నిర్మించబడ్డ ఆనకట్టల్లో నాగార్జునసాగర్ అతి పెద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టు. ఈ ప్రాంతానికున్న చారిత్రక ప్రాధాన్యం వలన ఈ ప్రాజెక్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని పేరుపెట్టారు. నాగార్జునసాగర్ ప్రముఖ బౌద్ధ చారిత్రక స్థలం. శాతవాహనుల కాలమునాటి శ్రీ పర్వతమే నాగార్జున కొండ. ఆచార్య నాగార్జునుడు ఈ ప్రాంతంలో బోధనలు చేసినట్లుగా చారిత్రక ఆధారాలు ఉన్నాయి. జలాశయం నిర్మాణ సమయంలో ఇక్కడ లభించిన అమూల్యమయిన చారిత్రక కట్టడాల శిథిలాలను జలాశయం మధ్యలో నాగార్జునకొండ ప్రదర్శనశాలలో భద్ర పరచారు. ఈ జలాశయానికి 11,560 మిలియన్ ఘనపు మీటర్ల నీటిని నిలువ చేయగల సామర్థ్యం ఉంది. దీని ద్వారా నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, కృష్ణా, గుంటూరు జిల్లాలకు సాగునీరు అందించ బడుతున్నది. ఇక్కడ జల విద్యుత్ కేంద్రాలున్నాయి. **చరిత్ర....** ఇక్కడ ఒక జలాశయము కట్టాలనే ఆలోచన బ్రిటిష్ పరిపాలకుల కాలంలోను అనగా నైజాము పరిపాలన కాలములోనే 1911 లోనే వచ్చింది. చివరికి భారత దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా 1955 డిసెంబరు 10 నాడు పునాది రాయి పడింది. భారత దేశ మూడవ ప్రధాని ఇందిరా గాంధీ చేతుల మీదుగా 1967 లో కుడి, ఎడమ కాలవలోనికి నీటి విడుదల జరిగింది.

---

# వైసీపీ కంచుకోటలో ఈ కొత్తపల్లి... ఖాళీ అవుతున్న వైసిపి

**● జడ్పిటిసి ఉప ఎన్నికల వేడితో రూరల్ పంచాయతీలు**




**పులివెందుల ఆగస్టు 04:-** వైసీపీ కంచుకోట ఈ కొత్తపల్లి ఖాళీ అవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల పరిధిలోని ఈ కొత్తపల్లి పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతున్నదని చెప్పుకోవచ్చు గతంలో పులివెందుల మండలంలో ఈ కొత్తపల్లి గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మండల స్థాయి లీడర్ల వైఖరితో పిసికి ఎత్తిపోయిన జనం మరియు కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరుగుతుంది జడ్పిటిసి ఉప ఎన్నికలవేళలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు వెళుతున్నాయి ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు బీటెక్ రవి సతీమణి మా రెడ్డి లతా రెడ్డి గెలుపు కోసం ఎత్తుకు పై ఎత్తు వేస్తూ ముందుకు కొనసాగుతున్నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వలన నష్టపోయిన వారిని మరియు వారి మండల స్థాయి నాయకుల ద్వారా నష్టపోయిన వారిని వివిధ రకాల కారణాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో దెబ్బతిన్న వారిని దగ్గరకు తీర్చుకోవడమే కాకుండా వారికి నేను ఉండాను అంటూ భరోసా కల్పించడం జరుగుతుంది దీంతో గత నాలుగు రోజుల నుంచి ఈ పంచాయతీలో అనేకమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి రావడం జరుగుతుంది. మరికొందరైతే అభివృద్ధి ఉంది అభివృద్ధి వైపే మేము చూస్తాము అంతేకాకుండా ధైర్యం ఉన్న నాయకుడు బీటెక్ రవి అలాంటి నాయకుల వద్ద మా పయనం కొనసాగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వచ్చినవారు పేర్కొంటున్నారు ఇక అసలు విషయానికొస్తే ఎన్నో సంవత్సరాల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంత విధేయతగా ఉంటున్న ఈ పంచాయతీ లో కొంతమంది లీడర్ల స్వార్థ రాజకీయాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడినట్లు కూడా ప్రజలు పట్టించుకుం టున్నారు అంతేకాకుండా ఇలాంటి చిన్న సమస్య వచ్చినప్పుడు దాని పెద్దది చేసి పోలీస్ రెవిన్యూ వ్యవస్థల్లో వారికి ఇష్టమొచ్చిన వారికి మద్దతు పలికి ఇతరులను న్యాయాన్ని చూడకుండా ఇబ్బందులు గురిచేసారని వారు కూడా ఈ సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం కష్టమని భావించి తెలుగుదేశం పార్టీకి వెళు న్నట్లు కూడా చెప్పుకోవచ్చు ప్రత్యక్షంగా వైఎస్ కుటుంబం ఈ పంచాయతీ లో ఎవరికి ద్రోహం చేయనప్పటికీ ఆ పార్టీని చెప్పుకొని ఇంతవరకు లీడర్షిప్ పొందిన నాయకుల వద్ద నుంచి ఏర్పడిన సమస్యలతోనే ఇప్పుడు పార్టీకి నష్టం వాటిల్లందని చెప్పుకోవచ్చు మరికొందరు యువత అయితే కష్టం మాది ఫలితం మీకు అనే ధోరణిలో యువత ప్రశ్నించినట్లు కూడా చెప్పుకోవచ్చు ప్రధానంగా ఈ కొత్తపల్లి పంచాయతీ లో వైసీపీలోనే వర్గ పోరుగా కొనసాగుతూ వస్తూ ఉండేది ఇప్పుడు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల రోజుల్లో ముఖ్యమంత్రి జమ్మలమడుగు పర్యటన సందర్భంగా టిడిపిలో చేరిన పుష్ప నాథ్ రెడ్డి వర్గం టిడిపి తీర్థం పుచ్చుకోవడం జరిగింది అంతేకాకుండా పుష్ప నాథ్ రెడ్డి వర్గానికి ఎప్పుడు ఎదురొడ్డి నేను ఉండాను మీకు పోటీ అంటూ వస్తున్న ముచ్చుకుంట్ల ఓబుల్ రెడ్డి పుష్పగిరి ఓబుల్ రెడ్డి వర్గం కూడా సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది ఇరువురు నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలకు చేరడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టమేని చెప్పుకోవచ్చు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ జడ్పిటిసి ఉప ఎన్నికలలో ఇలా నాయకులు ఉన్నపలంగా కోల్పోవడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దెబ్బగా చెప్పుకోవచ్చు ఈ ఇద్దరు నాయకులు చేరిన తర్వాత ఈ పంచాయతీలో బీసీ ఓట్లు తిలకం అని చెప్పుకోవచ్చు బీసీ సామాజిక వర్గం ఎటువైపు మొగ్గుచూపితే అటువైపు విజయం తప్పదని అందరూ అంచనా అంతేకాకుండా ఈ పంచాయతీలో బీసీ ఎస్టీ మైనార్టీలు ఎటువైపు ఆసక్తి కనపర్తి ఆ పార్టీ విజయం సాధిస్తుందని అపారమైన నమ్మకం ముఖ్యంగా ఈ కొత్తపల్లి పంచాయతీలో ఎక్కువ శాతం బిసి ఓట్లు ఉన్నాయి బీసీలకు తోడు ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓట్లు కూడా ఉండడంతో ఇప్పుడు ఈ ఓట్లే వారికి కీలకమని చెప్పుకోవచ్చు ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి తన వ్యూహాలతో అవకాశం ఉన్నంత వరకు బీసీలను కూడా తమ పార్టీ వైపు తిప్పుకునేందుకు అనేక ప్రయత్నాలు చేయడం జరుగుతుంది మరికొందరైతే స్వచ్ఛందంగా బీటెక్ రవి బాటలో నడిచేందుకు ఉన్నట్లు కూడా చెప్పుకోవచ్చు జరగబోయే ఈ రెండు మూడు రోజుల్లో కూడా అనేకమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయిఅంతే కాకుండా ఈ పంచాయతీలో యాదవ సామాన్య వర్గానికి చెందిన ఓట్లు ఎక్కువగా ఉండడం గమనార్హం. ఈ యాదవ సామాజిక వర్గం ఎటువైపు ఆసక్తి చూపుతే అటువైపు విజయం తప్పక వరుస్తుందని విశ్లేషలకు చర్చించుకుంటున్నారు ఇప్పుడున్న పరిస్థితులలో ఈ ఉప ఎన్నికలలో యాదవుల ఓట్లు ఎంతో కీలకమని వివిధ పార్టీ నాయకులు కూడా వ్యక్తం చేస్తున్నారు ఏదేమైనప్పటికీ ఈ కొత్తపల్లి పంచాయతీ ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్‌కి మరియు తెలుగుదేశం పార్టీకి కీలక పంచాయతీగా మారిందని చెప్పుకోవచ్చు ఇక ఈ ప్రజలు ఎవరికి ఓటు వేస్తారు ఎవరిని గెలిపిస్తారో ఈనెల 14వ తేదీ వరకు వేచి చూడాల్సిందే

---

# అలింకో దివ్యాంగుల స్క్రీనింగ్ శిబిరం విజయవంతం



**పులివెందుల టౌన్ ఆగస్టు 04:-** భారత కృత్రిమఅవయవాల తయారీసంస్థ (అలింకో) సహకారంతో పులివెందుల మున్సిపాలిటీ రూరల్ మరియు వేములమండల పరిధిలోని దివ్యాంగులకు అవసరమైన సహాయపరికరాల స్క్రీనింగ్ శిబిరం పట్టణంలోని నాలుగురోడ్ల గాంధీసర్కిల్ సమీపంలోగల అహోబిలపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మూడుచక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్లు, శ్రవణయంత్రాలు, చేతికర్రలు, వాకర్స్ తదితర ఉపకరణాల కొరకు జరిగిన స్క్రీనింగ్ శిబిరంలో అర్హులైన వికలాంగులను గుర్తించి, వారివైకల్యశాతం ఆధారంగా, వారికి అవసరమైన వివిధ సహాయపరికరాలను నమోదు చేయడం జరిగింది. అర్హత పొందిన దివ్యాంగులందరికీ త్వరలో నిర్వహించే పంపిణీ శిబిరంలో ఉపకరణాలను అందించడం జరుగుతుందని, పులివెందుల వైద్య శిబిరానికి 300 మందికి పైగా దివ్యాంగులు హాజరై వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్నారని, వారందరికీ అతి త్వరలో సహాయ పరికరాలు అందించబడతాయని కడప జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ పునరావాసఅధికారి మారెళ్ళ శ్రీకాంత్ తెలిపారు ఈకార్యక్రమంలో అలింకో వైద్య నిపుణులు డాక్టర్ శివ ఆశిష్ పట్నాయక్, డాక్టర్ అన్నుశుక్లా, వికలాంగులశాఖ అధికారి శ్రీకాంత్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పులివెందుల, వేముల భవిత స్కూలు రిసోర్సు ఉపాధ్యాయులు ప్రకాశమ్మ, స్వాతి, కరుణాకర్, మాధవి, వివిధ సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

---

# పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



**ఒంటిమిట్ట 04:-** ఆగస్టు 12న ఒంటిమిటలో జరగబోవు ZPTC ఎన్నికకు సంబంధించి మండలం లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సోమవారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బంది కి దిశా నిర్దేశం చేశారు. స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్, కడప టౌన్ డి.ఎస్పీ ఏ. వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆర్. పురుషోత్తం రాజు, ఒంటిమిట్ట సి.ఐ టి.బాబు, సిద్ధవటం ఎస్.ఐ యం. మహమ్మద్ రఫీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**పులివెందుల రూరల్ ఆగస్టు 04:-** పులివెందుల జెడ్పి.టి.సి ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆగస్టు 12 తేది న పులివెందుల మండలంలో జరగబోవు జడ్పిటిసి ఎన్నికకు సంబంధించి మండలం లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సోమవారం ఇ కొత్తపల్లి పంచాయతీలోని పాలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బంది కి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పులి వెందుల డి.ఎస్పీ మురళి నాయక్, సి.ఐ లు ఉలసయ్యా, వెంకటరమణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళులు

**- అర్పించిన నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి**

**నెక్కొండ ఆగస్టు 04:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు మెట్టు నర్సింహా రెడ్డి సార్ తండ్రి గారైన మెట్టు మోహన్ రెడ్డి అనారోగ్యం తో మరణించగా వారి మృతదే హనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, కొల్లి కృష్ణ రెడ్డి,బత్తుల చిన్న సుబ్బారెడ్డి,బిక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మహిళా శక్తి భవనాలు మంజూరు చేయండి..

**● సెర్ప్ సీఈఓ దివ్యకు ఎమ్మెల్యే శంకర్ వినతి..**

**● ఫరూక్ నగర్, చౌదరిగుడా, నందిగామ మండలాల కోసం మూడు కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి**



**షాద్ నగర్, ఆగస్టు 04:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో మహిళా శక్తి భవనాలను మంజూరు చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సెర్ప్ సీఈఓ దివ్యకు ఎమ్మెల్యే శంకర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజధానిలో అధికారిని కలుసుకున్న ఆయన మండలంలోని ఫరూక్ నగర్, చౌదరిగుడా, నందిగామ మండలాలలో భవనాల నిమిత్తం ఒక్కో భవనానికి కోటి రూపాయల చొప్పున మూడు కోట్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వీటిని మంజూరు చేసేందుకు ఆమె సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన తెలిపారు.

# చట్టాలు కాలరాచి..నీతివాక్యాలు మాట్లాడడమా

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటుంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకులుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేందుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలోఅసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు -న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల




నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్-తెలుగుదేశం -కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండో సారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతం గా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యుల ను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించ కుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.



---

# జార్ఖండ్ మాజీ సీఎం శిబూ శిబూసోరెన్ కన్నుమూత

- ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ



**రాంచి,ఆగస్ట్4:** ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది‘ అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు-ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.



# గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు

- శిబూసోరెన్ మృతికి కెటిఆర్ సంతాపం

**హైదరాబాద్,ఆగస్ట్4:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించింద న్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరఫున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

---

# ఈ పార్టీల సామాజిక న్యాయం నమ్మొచ్చా

అనాదిగా భారతీయ నిచ్చినమెట్ల కులవ్యవస్థలో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు అట్టడుగులోకి నెట్టబడ్డారు. ఏళ్ల తరబడి సామాజిక వివక్ష, అణచివేతకు గురై ఆత్మగౌరవం లేకుండా జీవించారు. స్వాతంత్ర్యం వచ్చాక కూడా వీరి జీవితాల్లో ఆశించిన మార్పురాలేదు.మెజారిటీగా వీరు ఉన్నప్పటికీ అగ్రకుల ఆధిపత్యమే కొనసాగిన్నది. ఈ దేశ రాజకీయంలో విద్య, ఉద్యోగాలలో, సంపదలో ఇప్పటికీ వెనుకబడడమే దీనికి కారణం. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక బిసి, ఎస్‌సి, ఎస్‌టి జీవితాల్లో కొంత మార్పు మొదలైంది. దీంతో ఈ వర్గాలలో పరిమిత విద్య, ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు కూడా లభించాయి. ఈ క్రమంలో కొంత చైతన్యం ప్రారంభమైనది.ఈ చైతన్యం ద్వారా ఆధిపత్య వర్గాలపై ధిక్కార స్వరం ప్రారంభమైనా.. పదవుల కోసం పెదవులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



మొత్తంగా 78 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశంలో అగ్రకులాల కుట్రలకు ఏదో రూపం లో అణగారినవర్గాలు బలైపోయారు. ఓటు బ్యాంకు రాజకీయాల్లో ప్రజల చైతన్యం, పోరాటం, ఆత్మగౌరవం బందీ అయిపోతుంది. ఈక్రమంలో ఉత్తర భారతదేశంలో 1980 దశకంలో కాన్షీరాం బహుజన ఉద్యమంతో బడుగు, బలహీన వర్గాలలో అణచివేతకు వ్యతిరేకంగా విముక్తి పోరాటం మొదలైనది. బుద్ధుడు, పూలే, అంబేద్కర్‌ల సామాజిక, రాజకీయ ఉద్యమం తెర మీదకి వచ్చింది. ఈక్రమంలో బలహీన వర్గాలలో రాజకీయ స్పృహ ప్రారంభమైనది. భారత రాజ్యాంగ హక్కులతో వెనుకబడిన వర్గాలలో బానిసత్వ విముక్తి పోరాటం మొదలైనది. దేశవ్యాప్తంగా ఎవరమెంతో వారికి అంత వాటా అనే సిద్ధాంతం బలపడుతున్నది.ఇప్పుడు రాజకీయ పార్టీలుసైతం ఆ దిశగా అడుగులు వేసే ప్రయత్నం చేస్తున్నాయి. సబ్బండ వర్గాలను కలుపుకోకపోతే తమ ఉనికి ప్రశ్నార్థకం అని స్పష్టంగా తెలిసిపోతున్నది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో కులగణన అంశం తెరపైకి తెచ్చింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 05 ఆగస్టు 2025



# కోహ్లీ.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో...

**● కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు**




వల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లీ అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్‌గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లీ ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో కోహ్లీ అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్‌ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ పటిష్టమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ సగటు అభిమాని మైదానంలో 'కింగ్ కోహ్లీ' లేని లోటు స్పష్టంగా కనిపించినట్లు శశి థరూర్ చెప్పుకొచ్చారు.36 ఏళ్ల విరాట్ కోహ్లీ భారత క్రికెట్ చరిత్రలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ఆయన భారత్ తరఫున 123 టెస్టు మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌ల్లో ఆయన 46.85 సగటుతో 9230 పరుగులు సాధించారు. టెస్టు క్రికెట్‌లో కోహ్లీ బ్యాట్ నుంచి 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు 254లి (నాటౌట్). కోహ్లీ భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ కూడా. ఆయన నాయకత్వంలో భారత జట్టు 68 టెస్టులలో 40 విజయాలను నమోదు చేసింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే టీమ్ ఇండియా ఓటమి పాలవగా, 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

# భారత్ అద్భుత విజయం

**● రసవత్తరంగా సాగిన మ్యాచ్**

**● భారత్ 6 పరుగుల తేడాతో విన్**

**● ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం**



లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్‌లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం అయ్యింది. 339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్‌కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్ఇండియా ఐదో రోజు తొలి ఓవర్‌లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్ఇండియా అభిమానుల్లో గుబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్‌ను బౌల్డ్ చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ నెగ్గగ, ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ మరోసారి భారత్‌పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్‌లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్‌లో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది.**భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..**ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం



అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది.స్కోర్లు: భారత్- 224 - 396 ఇంగ్లాండ్- 247 - 367

# విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్



ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు "మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అంటూ సైనా శనివారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది. కశ్యప్‌తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు.కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. "జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం" అని సైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్‌ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్‌లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. తాను ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారారు.సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్ను ఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు. మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్‌పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

# సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను

**● మ్యాచ్ అనంతరం మహ్మద్ సిరాజ్ వ్యాఖ్యలు**

4వ రోజు ముగిసేసరికి ఇంగ్లాండ్ జట్టుకు కేవలం 37 పరుగులు మాత్రమే కావాలి. ఇంకా చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి. దీంతో మ్యాచ్ ఎక్కువ శాతం ఇంగ్లండ్‌వైపే మొగ్గుతుందని అంతా భావించారు. కానీ ఐదో రోజు జరగబోయే అద్భుతాన్ని ఊహించిన వాళ్లు చాలా తక్కువమందే ఉండి ఉంటారు. కానీ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణకు వేరే ఆలోచనలు ఉన్నాయి. ఈ ఉదయం సెషన్‌లో వీళ్లిద్దరు ఇంగ్లీష్ మిడిల్ -లోయర్ ఆర్డర్‌ను కూల్చివేశారు. చివరి ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌లో సిరాజ్ ఐదు వికెట్లు, కృష్ణ నాలుగు వికెట్లు పడగొట్టారు. ఇది దేశ టెస్టు క్రికెట్ చరిత్రలో




ఉన్న గొప్ప టెస్టుల్లో ఒకటిగా నిలిచింది. "నేను ఈ రోజు నిద్ర లేచినప్పుడు నేను దీన్ని చేయగలనని నమ్మాను. అది గూగుల్ నుంచి ఒక ఫోటో తీసి, నేను దీన్ని చేయగలనని నా వాల్‌పేపర్‌గా పెట్టుకున్నాను. నేను ఆ (బ్రూక్) క్యాచ్‌ను సరిగ్గా పట్టుకొని ఉంటే బహుశా మ్యాచ్ ఇక్కడి వరకు వచ్చేది కాదు. "కానీ బ్రూక్ నిజంగా బాగా ఆడాడు. అది హృదయ విదారకమైన క్షణం." అని సిరాజ్ అన్నాడు. విజయం తర్వాత మాట్లాడుతూ, సిరాజ్ తన ఆనందాన్ని వెల్లడించాడు. "నేను సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను. వికెట్లు లేదా పరుగులు నాకు పట్టింపు లేదు. నేను నా ప్రణాళికలకు కట్టుబడి ఉంటే, ఏదైనా జరగవచ్చని నాకు తెలుసు. ఆ క్యాచ్ - నేను కుషన్‌ను తాకానో లేదో నాకు కచ్చితంగా తెలియదు, కానీ అది మ్యాచ్‌ను మలుపు తిప్పింది, "అని అన్నాడు.

# సిరాజ్ అద్భుత ప్రదర్శనతోనే గెలిచాం

## టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

మహమ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనతోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అతను జట్టులో ఉండటం తమ అదృష్టమని చెప్పాడు. ఉత్కంఠగా సాగిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. 339/6 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్(5/104) ఐదు వికెట్లతో భారత్‌కు చిరస్మరణీయ వియాజయాన్నందించాడు. సిరాజ్‌తో పాటు ప్రసిధ్ కృష్ణ(4/126) నాలుగు వికెట్లు తీయగా ఆకాష్ దీప్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. ఈ సిరీస్‌లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన శుభ్‌మన్ గిల్.. భారత్ తరపున ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. కెప్టెన్‌గా ఈ సిరీస్‌ను సమం చేసుకోవడం సంతోషంగా ఉందన్నాడు. 'ఈ సిరీస్ హోరా హోరీగా సాగింది. ప్రతీ మ్యాచ్‌లోనూ ఆఖరి రోజు వరకు ఏ జట్టు గెలుస్తుందో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇది ఇరు జట్ల అత్యుత్తమ ప్రదర్శనను తెలియజేస్తోంది. తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో కెప్టెన్‌గా నా పని సులువైంది. బంతి రెండు వైపులా స్వింగ్ కావడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు ఒత్తిడికి లోనయ్యారు. ఈ ఉదయం మా బౌలర్ల స్పెల్ అద్భుతం. ఈ విజయంపై మేం చాలా నమ్మకంగా ఉన్నాం. ఇంగ్లండ్ బ్యాటర్లు నిన్న కూడా ఒత్తిడిలో కనిపించారు. ఒత్తిడిలో చాలా తప్పిదాలు జరుగుతాయి. నాలుగో రోజు ఆట ఆఖరి సెషన్‌లో వారు చేసిన 36 పరుగులను ఒత్తిడిలోనే చేశారు. సిరాజ్‌లాంటి బౌలర్‌ను ప్రతీ కెప్టెన్ కావాలనుకుంటాడు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల్లో అతను వేసిన ప్రతీ బంతి, ప్రతీ స్పెల్ తన





సర్వస్వాన్ని ఇచ్చింది. ప్రతీ కెప్టెన్, ప్రతీ జట్టు అతనిలాంటి ఆటగాడిని కోరుకుంటుంది. అలాంటి ఆటగాడు మా జట్టులో ఉండటం మా అదృష్టం. ఈ సిరీస్ సమం అవ్వడం సంతోషంగా ఉంది. ఈ సిరీస్ ఆసాంతం ఇరు జట్లు అద్భుతంగా ఆడాయి. ఆఖరి రోజు వరకు ఏ జట్టు గెలుస్తుందో చెప్పలేని రీతిలో ఈ సిరీస్ సాగింది. ఇరు జట్లు బ్రాండ్ ఆఫ్ క్రికెట్ ఆడాయి. ఈ సిరీస్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉంది. ఈ సిరీస్ ముందే బ్యాటర్‌గా సత్తా చాటాలనుకున్నాను. దాని కోసం కొన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాను. అత్యుత్తమ బ్యాటర్‌గా నిలవడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఆ లక్ష్యాన్ని అందుకోవడం సంతోషంగా, సంతృప్తికరంగా ఉంది. బ్యాటర్‌గా రాణించేందుకు టెక్నికల్‌గా, మానసికంగా బలంగా ఉండటంపై ఫోకస్ పెట్టాను. మానసికంగా దృఢంగా ఉంటేనే.. రాణించగలుగుతారు. మా యంగ్ టీమ్ కాదు.. గన్ టీమ్'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# భగవంత్ కేసరి సీక్వెల్‌కు ప్రయత్నిస్తా




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషనల్ హిట్ అందుకుందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు అనిల్ రావిపూడి పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించగా, ఈ సినిమాకు ప్రేక్షకులను నుంచి మంచి స్పందన దక్కింది. ఇక ఈ సినిమా తాజాగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బెస్ట్ తెలుగు చిత్రం గా అవార్డును అందుకుంది. అయితే, ఈ సినిమాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇక తమ సినిమాలో మంచి మెసేజ్ ఉండటంతో నేషనల్ అవార్డు గెలుచుకుందని నందమూరి బాలకృష్ణ సంతోషం వ్యక్తం చేశాడు. అయితే, ఈ చిత్ర సీక్వెల్‌పై దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా ఓపెన్ అయ్యాడు. ఈ సినిమాకు సీక్వెల్ చేయాలని తనకు కూడా ఉందని.. సరైన టైమ్ వచ్చినప్పుడు తప్పకుండా సీక్వెల్ ప్లాన్ చేసేందుకు ప్రయత్నిస్తానంటూ ఆయన కామెంట్ చేశాడు. దీంతో భగవంత్ కేసరి చిత్ర సీక్వెల్ ఒకవేళ ఉంటే, అది ఎలాంటి కంటెంట్‌తో వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.




# జటాధర ఫస్ట్ లుక్

## : విభిన్న రూపాల్లో సుధీర్ బాబు, సోనాక్షి

టాలీవుడ్‌లో లేటెస్ట్ గా మైథాలజీ సినిమాలకు మంచి రెస్పాన్స్ అందుతున్న విషయం తెలిసిందే. ఇక ఆ రూట్లో హాట్ టాపిక్‌గా మారిన చిత్రం 'జటాధర'. సుధీర్ బాబు, బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ఓ వర్గం ఆడియెన్స్ ను మొదటి నుంచి ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్‌తో పాటు పలువురు పేరున్న నిర్మాతలు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముఖ్యంగా, మైథాలజీ ఆధారంగా ఒక కొత్త కథను అందించనున్న ఈ ప్రాజెక్ట్ టీజర్‌కు ముందు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ తో మరింత హైప్ క్రియేట్ చేసుకుంది. ఈ సినిమాకు సంబంధించి మొదటిసారి సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. దర్శకులు వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్‌లు కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్, స్టోరీటెల్లింగ్‌తో పాటు, మైథలజీ ఫాంటసీ కనెక్షన్ తో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో తీర్చిదిద్దనున్నట్టు సమాచారం. నిర్మాతల వివరణ ప్రకారం, ఇది మల్టీ లెవెల్ మైథాలజీ యూనివర్స్‌కు ఓ మెయిన్ ట్రెండ్ అని చెబుతున్నారు. లేటెస్ట్ గా రిలీజ్ చేసిన పోస్టర్‌తో ఈ అంచనాలు మరింత పెరిగాయి. రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సుధీర్ బాబు లార్డ్ శివుడి భక్తుడిగా త్రిషులం పట్టుకుని ఆకట్టుకున్నాడు. ఫిట్నెస్ విధానం, ఆ పవర్ బాడీ లాంగ్వేజ్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాడు. వెనుక శివుడి రూపాన్ని పవర్ఫుల్ గా, ఆగ్రహంగా ప్రెజెంట్ చేయగా, అలాగే ఫ్లిప్ వర్షన్‌లో సోనాక్షి సిన్హా ధనపిశాచినిగా అగ్ని సంహారం చేసే విధంగా చూపించడం కాంబినేషన్‌ను మరింత హైలైట్ చేసింది. ఆమె చుట్టూ కాలిన చెట్లు, పాథాళ లోకాన్ని సూచించే క్రియేటివ్ మూడ్‌తో పోస్టర్ డిజైన్ ఆకట్టుకునేలా ఉంది.



# హీరోలకు పోటీగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దశాబ్దంకు పైగా స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో వెలుగు వెలిగిన తమన్నా ఇప్పుడు కాస్త ప్రాధాన్యత తక్కువ ఉన్న పాత్రలు చేస్తూ, సీనియర్ హీరోల సినిమాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేని సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. తమన్నా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు, కానీ ఆమె వయసు పెరగడం వల్ల ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. అందం విషయంలో మునుపటితో పోల్చితే ఏమాత్రం తగ్గని కారణంగా సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. పైగా తమన్నా ఎప్పుడూ ఏదో ఒక కారణం చేత వార్తల్లో ఉండటం వల్ల ఆమె గురించి అభిమానులు ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. తమన్నా కొత్త వ్యాపారంకు ఏర్పాట్లు సినిమాల్లో ఆఫర్లు తగ్గడంతో తమన్నా వ్యాపారంలో అడుగు పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో చాలా మంది హీరోలు ఒక వైపు నటిస్తూనే మరోవైపు వ్యాపారంలో అడుగు పెడుతున్నారు. రెండు పడవల ప్రయాణం అన్నట్టుగా కాకుండా వ్యాపారాల్లో కేవలం పెట్టుబడి వరకు పరిమితం అవుతున్నారు. సన్నిహితులతో ఆ వ్యాపారాలు రన్ చేయిస్తున్నారు. టాలీవుడ్‌లో ఉన్న దాదాపు అందరు హీరోలకు ఏదో రకమైన వ్యాపారం లేదా వ్యాపారాలు ఉన్న విషయం తెల్సిందే. కొందరు రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడం మనం చూస్తూ ఉన్నాం. హీరోలకు ఏమాత్రం తగ్గకుండా తమన్నా సైతం వ్యాపారం చేసేందుకు రెడీ అయిందని వార్తలు వస్తున్నాయి. %యాశ్రీంశీ =ముం% - మృణాల్, ఆ హీరోతో డేటింగా? నిజమెంత? జ్యూవెలరీ వ్యాపారంలో తమన్నా ఫ్యామిలీ ఇప్పటికే తమన్నా ఫ్యామిలీ జ్యూవెలరీ కి సంబంధించిన వ్యాపారం లో ఉంది. తమన్నా బ్రాండ్ ఇమేజ్ కారణంగా ఆ వ్యాపారం బాగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు తమన్నా సరికొత్త వ్యాపారంలో అడుగుపెట్టబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ వ్యాపారం ఏంటి అనే విషయంలో క్లారిటీ లేదు. కానీ అందుకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమన్నా ఏ వ్యాపారం లో అడుగు పెట్టినా ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక ఆమె ముందు ముందు ఏ వ్యాపారాలు చేయబోతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తోటి హీరోయిన్స్ కొందరు నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తమన్నా భవిష్యత్తులో ఆ పని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి.

# నా నమ్మకం నిజమైంది



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం లో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజ న్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. ఈ నేపథ్యంలో సత్యదేవ్, మీడియాతో మాట్లాడుతూ.. 'దర్శకుడు గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుం డా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను.అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాము. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్‌కి అంత మంచి స్పందన వస్తోంది. ఈ సినిమాలో విజయ్‌కి, నాకు ఎంతో పేరు వచ్చిందో వెంకటేష్‌కి కూడా అంత పేరు వచ్చింది. అద్భుతంగా నటించాడు. షూటింగ్ సమయంలోనే బాగా నటిస్తున్నాడని మేమందరం అనుకున్నాం. ఇప్పుడు ప్రేక్షకులు కూడా అదే మాట చెప్తున్నారు. ఒక కొత్త నటుడికి ఇంత పేరు రావడం మామూలు విషయం కాదు. ఇక విజయ్ గొప్ప నటుడు. సన్నివేశాన్ని కానీ, సంభాషణలను కానీ అతను అర్థం చేసుకొని నటించే తీరు నన్ను ఆశ్చర్యపరిచింది.నాగవంశీ గట్స్ ఉన్న ప్రొడ్యూసర్. ఒక కథను నమ్మి సినిమా చేద్దాం అనుకున్నారంటే.. ఎక్కడా వెనకడుగు వేయరు, ఏ విషయంలోనూ రాజీపడరు. పరిశ్రమలో వంశీ తనకంటూ ప్రత్యేక పంథాను సృష్టించుకున్నారు కాబట్టే.. సితార ఎంటర్టైన్మెంట్స్ ఇంత పెద్ద నిర్మాణ సంస్థగా ఎదిగింది. సినిమాలో శివ పాత్రను గౌతమ్ అద్భుతంగా మలిచారు. ఆ పాత్రలో ఎన్నో లేయర్లు ఉన్నాయి. ప్రేక్షకులు ఆ పాత్రలో ఉన్న ఎమోషన్‌కి కనెక్ట్ అయ్యి ప్రయాణిస్తున్నారు. గౌతమ్ అంత అందమైన రచన వల్లే.. నా పాత్రకు ఇంత పేరు వచ్చింది. ఇక ప్రస్తుతం నేను అరేబియన్ కడలి అనే సిరీస్ చేశాను. అమెజాన్ ప్రైమ్‌లో ఆగస్టు 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'ఫుల్ బాటిల్' అనే సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్ మహా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్‌తోనూ ఓ చిత్రం చేస్తున్నాను. వీటితో పాటు మరో రెండు సినిమాలు ఉన్నాయి' అని తెలిపారు.


# ప్రయోగాలు చేసి విజయాలు సాధించా..

## దెబ్బలు కూడా తిన్నా: నాగార్జున



"రజనీ సార్ చెప్పినట్లు ఎప్పుడూ మంచివాళ్లుగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా. 'కూలీ' సినిమాలో సైమన్ పాత్ర నిజంగా హీరోలాంటిది" అని ప్రముఖ సినీ నటుడు నాగార్జున అన్నారు. రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజన్ దర్శకత్వంలో 'కూలీ' చిత్రం రూపొందుతోంది. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీ-రిలీజ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సినిమా సెట్స్ మీదకు వెళ్లాక బోర్ కొట్టకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక పాత్రలు చేయాలని అన్నారు.'నిన్నే పెళ్లాడతా' సినిమా తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే ఇలాంటి కథతో ఇప్పుడు అవసరమా అని కొంతమంది సూచన చేశారని తెలిపారు. తన కెరీర్‌లో ఎన్నో ప్రయోగాలు చేశానని, అలా చేయడం ద్వారా చాలా దెబ్బలు తిన్నానని, అలాగే విజయాలు కూడా సాధించానని అన్నారు.ఒకరోజు లోకేశ్ కనగరాజన్ తనను కలిసి 'మీరు విలన్‌గా చేస్తానంటే మీకు ఒక కథ చెబుతాను.

# హృతిక్, ఎన్టిఆర్‌ల హ్యాష్‌ట్యాగ్ వార్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టిఆర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'వార్-2'. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందుకోసం చిత్ర యూనిట్ ప్రమోషన్లు ప్రారంభించారు. అయితే సినిమా హీరోలో హృతిక్, తారక్‌లు తమదైన స్టైల్‌లో సోషల్‌మీడియాలో ప్రమోషన్స్ చేశారు. అది కూడా సోషల్‌మీడియాలోని హ్యాష్‌ట్యాగ్‌ల కోసం.మొదట ఈ సినిమా గురించి హృతిక్ రోషన్ పోస్ట్ పెట్టారు. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతీ పోస్ట్‌కు 'HrithikVSNTR అనే దాన్ని జోడించండి. ఈ ట్యాగ్‌తో నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని పోస్ట్ చేశారు. దీనిపై ఎన్టిఆర్ స్పందిస్తూ.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..! NTRvsHrithik అనేది ఉపయోగించుకోవాలని మనం ముందే మాట్లాడుకున్నాం కాదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభం అయ్యేది ఈ విధంగానే కాబట్టి ఇదే వాడాలి' అని తెలిపారు.దీనిపై మళ్లీ హృతిక్ స్పందించారు. 'మీరు చెప్పేది బాగానే ఉంది తారక్. కానీ, హ్యాష్‌మాత్రం నాదే ఉపయోగించాలి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656